RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY తెలుగు దినపత్రిక

మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 200 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | ఆదివారం, ఫిబ్రవరి, 1, 2026 | పేజీలు : 8 వెల : రూ.4/-

MALKAJGIRI | VOLUME : 3 | ISSUE NO : 200 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Sunday, February, 1, 2026 | PAGES : 8 RS : 4 /-



## కోరి బ్యాంక్ స్ట్రీట్‌లో
# కాల్పులు

**- ఏటీఎంలో డబ్బు డిపాజిట్ చేసేందుకు వచ్చిన వ్యక్తిపై దాడి**
**- కాల్పులు జరిపి రూ.6 లక్షల నగదు దోపిడీ**
**- సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా పోలీసుల దర్యాప్తు**

**హైదరాబాద్,తెలంగాణ దిశ :**హైదరాబాద్ లోని కోఠి బ్యాంక్ స్ట్రీట్ ఈరోజు ఉదయం కాల్పులు కలకలం సృష్టిం చాయి. ఎస్‌బీఐ ప్రధాన కార్యాలయం సమీపంలో దుండగులు కాల్పులకు తెగబడి, ఓ వ్యక్తి నుంచి రూ.6 లక్షల నగదును దోచుకెళ్లారు. వివరాల్లోకి వెళితే... రషీద్ అనే వ్యక్తి ఉదయం 7 గంటల సమయంలో ఏటీఎంలో డబ్బు డిపాజిట్ చేసేందుకు వచ్చాడు.




## నేటి బడ్జెట్ నిర్మలమ్మకు
# ప్రత్యేకం

న్యూఢిల్లీ,జనవరి31 : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న ఆదివారం కేంద్ర బడ్జెట్ 2026-27ను ప్రవేశపెట్టనున్నారు. ఈ ఏడాదితో ఆమె వరుసగా తొమ్మిదో సారి బడ్జెట్ ప్రవేశ పెట్టడం ద్వారా మహిళా ఆర్థికమంత్రిగా రికార్డు సాధించనున్నారు. ఇది భారతదేశ పార్లమెంటరీ, ఆర్థిక చరిత్రలో ఒక ముఖ్యమైన మైలురాయి. గతంలో మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ అత్యధిక బడ్జెట్లను(10) ప్రవేశపెట్టిన రికార్డును కలిగి ఉన్నారు. అయితే ఆయన వరుసగా కాకుండా.. వేరు వేరు ప్రధానుల హయాంలో ప్రవేశపెట్టారు. అయితే నిర్మలమ్మ బడ్జెట్‌లో మెరుపులు ఉంటాయా...కొరడా దెబ్బలు తప్పవా అన్న దాని కోసం దేశం ఎదురు చూస్తోంది. ప్రపంచ ఆర్థిక మందగమనం నేపథ్యంలో బడ్జెట్‌పై ఊహాగానాలు చెలరేగుతున్నాయి. 1959-64లో ఆర్థిక మంత్రిగా మొరార్జీ దేశాయ్ మొత్తం 6 బడ్జెట్ లను, 1967-69 మధ్య 4 బడ్జెట్ లను సమర్పించారు. మాజీ ఆర్థిక మంత్రులు పి.చిదంబరం తొమ్మిది, ప్రణబ్ ముఖర్జీ ఎనిమిది బడ్జెట్ లను సమర్పించారు.

### ఒకే ప్రధాని దగ్గర ఆర్థిక మంత్రిగా రికార్డు



## తెలంగాణలో పట్టణ పోరుకు
# రంగం సిద్ధం !

**హైదరాబాద్,తెలంగాణ దిశ :**ఎన్నికలంటే రాజకీయ పార్టీలకు పండగ.సవాళు , ప్రతి సవాళ్లతో కాలం గడిపేయవచ్చు. అనుయాయులను గెలిపించుకునేందుకు ఆరాటపడం తప్ప మరోటి ఉండదు. మొన్నటికి మొన్న తెలంగాణలో గ్రామాల్లో పంచాయితీ ఎన్నికల సందడి ముగిసింది. ఇప్పుడు మున్సిపల ఎన్నికలకు నగారా మోగడంతో రాజకీయ పార్టీల్లో హడావిడి జోరందుకుంది. పార్టీపరంగానే ఎన్నికలు జరగనున్న కారణంగా అధికార, విపక్ష పార్టీలు రాజకీయంగా పట్టు సాధించాలంటేమున్సిపాలిటీల్లో పదవులను గెల్చుకోవాల్సి ఉంటుంది. తమ పార్టీ అభ్యర్థులను నిలబెట్టడం, గెలిపించుకోవడం కోసం గట్టి ప్రయత్నాలు చేయనున్నారు. దీంతో పట్టణాలు, గ్రేటర్ హైదరాబాద్ ఇప్పుడు రాజకీయ రణక్షేత్రాలు కానున్నాయి. మొత్తంగా మున్సిపల్ పోరు మొదలైంది. తాజాగా ఎన్నికల కమిషన్ మంగళవారం షెడ్యూల్ విడుదల చేసింది.



## కెసిఆర్ లేని ఇంటికి నోటీస్ ఎలా
# అంటిస్తారు

**పోలీసుల అత్యుత్సాహం ఎవరి కోసం**
**తెలంగాణ తెచ్చిన పెద్దాయననే అవమానిస్తారా**
**ఎక్స్ వేదికగా మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్**

హైదరాబాద్,జనవరి31 ,తెలంగాణ దిశ : :మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సిట్ రెండోసారి నోటీసులు ఇచ్చింది. ఈ నోటీసును నందినగర్‌లోని ఆయన నివాసం గోడకు అతికించ డంపై ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. 'ఎక్స్' వేదికగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేశారు. తెలంగాణ సాధకుడు, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, మాజీ సీఎం కేసీఆర్ మీద ఈ దుర్మార్గపు వైఖరి ఏంటి? కేసీఆర్ స్వయంగా తానుంటున్న నివాసం చిరునామాతో పోలీసులకు సమాధానం ఇచ్చిన తర్వాత కూడా..



## గెలుపు గుర్రాలకే కాంగ్రెస్
# టిక్కెట్లు

**- స్థానికంగా గెలిచే వారికే పార్టీ అండ**
**- రెబల్స్ బెడద లేకుండా చూసుకోండి**
**- కాంగ్రెస్ నేతలకు సూచించిన సిఎం రేవంత్**

**హైదరాబాద్, జనవరి31,తెలంగాణ దిశ :** మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, గెలుపు గుర్రాలకే టిక్కెట్లు ఇవ్వాలని సిఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ నేతలను కోరారు. ఈ మేరకు పలు సూచనలు చేశారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ ఆన్‌లైన్ మీటింగ్ నిర్వహించింది. ఈ జూమ్ మీటింగ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా నుంచే పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, పార్టీ సీనియర్ నాయకులు, డీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు. నామినేషన్ల ప్రక్రియ పూర్తి కావడంతో తదుపరి కార్యాచరణపై పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లకు, నేతలకు సీఎం దిశానిర్దేశం చేశారు.ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలి. అభ్యర్థుల ఎంపికలో నిర్లక్ష్యం వద్దు. భాజపా, బీఆర్ఎస్ అభ్యర్థులకు దీటుగా కాంగ్రెస్ అభ్యర్థులు ఉండాలి. ప్రతి డివిజన్, ప్రతి వార్డు గెలుపు మనకు ముఖ్యమే. రెబల్స్ విషయంలో మాట్లాడి సమన్వయం చేసుకోవాలి. పార్టీ బలహీనంగా ఉన్న మున్సిపాలిటీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు, మంత్రుల మధ్య అంతరం లేకుండా చూడాలి' అని పార్టీ శ్రేణులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచనలు చేశారు. మున్సిపల్ ఎన్నికల సర్వే నివేదికలను టీపీసీసీ చీఫ్ సీఎంకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ 90 శాతం స్థానాలను కైవసం చేసుకోవాలని రేవంత్ రెడ్డి టార్గెట్ నిర్దేశించారు. రెబల్స్ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సూచించారు. ఫిబ్రవరి 3 నుంచి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. తెలంగాణలో 7 మున్సిపల్ కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు ఎన్నికలు జరగనున్నాయి. అయితే ఈ ఎన్నికల్లో జీహెచ్ఎంసీకి మినహాయింపునిచ్చారు.



## ఎప్స్టీన్ కేసులో కొత్త
# ప్రకంపనలు

### ట్రంప్, బిల్ గేట్స్, మస్క్ సహా మరికొందరి పేర్లు!

**- లైంగిక నేరగాడు జెఫ్రీ ఎప్స్టీన్ కేసులో కొత్త ఫైల్స్ విడుదల**
**- ట్రంప్‌పై ఆరోపణలు నిరాధారమైనవని స్పష్టం చేసిన అమెరికా న్యాయశాఖ**
**- బకింగ్‌హామ్ ప్యాలెస్‌కు ఎప్స్టీన్‌ను ఆహ్వానించిన ప్రిన్స్ ఆండ్రూ**

వాషింగ్టన్: లైంగిక నేరాలకు పాల్పడి జైలులో మరణించిన అమెరికన్ ఫైనాన్షియర్ జెఫ్రీ ఎప్స్టీన్ కేసు దర్యాప్తులో మరోసారి సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. తాజాగా విడుదలైన దర్యాప్తు ఫైల్స్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్, బ్రిటిష్ బిలియనీర్ రిచర్డ్ బ్రాన్సన్, టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్‌తో పాటు పలువురు ప్రముఖుల పేర్లు ప్రస్తావనకు వచ్చాయి.



## బెంగాల్ పై కమలం
# గురి

న్యూఢిల్లీ, : 2026లో జరిగే ఐదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ ఐదు రాష్ట్రాల్లో బీజేపీకి అత్యంత కీలకమైన రాష్ట్రం పశ్చిమ బెంగాల్. 2021లో బీజేపీ కేవలం 76 సీట్ల వద్దనే ఆగిపోయింది. ఈ ఎన్నికల్లో బీజేపీ తీవ్రంగా పోరాడింది. సీఎం మమతా బెనర్జీని ఓడించింది. కానీ ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన సీట్లు సాధించలేదు. 15 ఏళ్లుగా బెంగాల్‌లో మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ అధికారంలో ఉంది. ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. ముస్లిం ఓటర్లకు అండగా ఉంటూ హిందువులకు దూరంగా ఉంది. ఈ నేపథ్యంలో బీజేపీ అధికారంలోకి రావడానికి ఇదే మంచి అవకాశంగా భావిస్తోంది. జేపీ నడ్డా నేతృత్వంలో రాష్ట్ర వ్యూహం రూపొందించారు.ఈ క్రమంలో జేపీ.నడ్డా బెంగాల్ కీలక సమావేశం నిర్వహించారు. విభేదాలు తొలగించే ప్రయత్నం చేశారు. కీలక బాధ్యలు అప్పగించారు. ప్రతీ నియోజకవర్గానికి ఒక ఎంపీ లేదా సీనియర్ నాయకుడిని నియమించింది. బీజేపీ అధికారంలోకి వస్తే ఆయుష్మాన్ భారత్, జీ రామ్‌జీ అమలవుతాయి. ఈ అంశాన్ని బెంగాల్ ప్రజల్లోకి తీసుకెళ్లేలా ఒక ప్రత్యేక ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నారు. నడ్డా మార్గదర్శకత్వంలో వచ్చిన మరో కీలకం స్పెషల్ ఇంటెన్సివ్ రివ్యూలో బీజేపీ ఓట్లు తొలగకుండా చూశారు. నవంబర్ 24న బీజేపీ మొత్తం రాష్ట్రాన్ని ఐదు కీలక జోన్లుగా విభజించింది.



## రోడ్ మ్యాప్ రెడీ చేస్తున్న
# కవిత

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణలో మరో కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటుకు రంగం సిద్ధమవుతోంది. మాజీ సీ ఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కూతురు కవిత కొత్త రాజకీయ పార్టీ పెట్టబోతున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. శాసనమం డలిలోప్రసంగించిన కవిత..ఒక వ్యక్తి గా బయటకు వె ళ్తున్నా..శక్తిగా తిరిగి చట్టసభల్లో అడు గు పెడతానంటూ శపథం చేసి వెళ్లా రు. అసెంబ్లీ ముందున్న గన్ పార్క్‌లో అమరవీ రుల స్థూపానికి నివాళులర్పించి.. కొత్త రాజకీయ పార్టీ ఏ ర్పాటు చేస్తానని ఆమె ప్రకటించారు. మరోవై పు రానున్న అసెంబ్లీ ఎన్నిక ల్లో తన పార్టీద్వారానే పోటీ చేస్తామ ని కవిత చెబుతూ వస్తున్నారు.

# చిన్నారులు, మహిళల భద్రతే ఉమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ లక్ష్యం

- డీసీపీ సృజన కరణం






**శేరిలింగంపల్లి, జనవరి 31,(తెలంగాణ దిశ) :** మహిళలు, చిన్నారుల భద్రత కోసం సైబరాబాద్ విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేది శనివారం నుండి 30వ తేది వరకు పలు రకాల ప్రజా చైతన్య కార్యక్రమాలు చేపట్టామని డీసీపీ సృజన కరణం తెలిపారు. ఆపరేషన్ స్మైల్ – 12లో భాగంగా సైబరాబాద్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక దాడుల్లో సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 110 జువైనల్ జస్టిస్ చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి 340 మంది బాలురను మరియు 12 మంది బాలికలను మొత్తం 352 మంది బాలలను విజయవంతంగా రక్షించగలిగామని చెప్పారు. సైబరాబాద్ షీ టీం బృందాలు ఈ వారంలో మొత్తం 138 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించగా, బహిరంగ ప్రదేశాల్లో అసభ్యకర ప్రవర్తనకు పాల్పడిన 42 మందిని రెడ్ హ్యాండెడ్‌గా అదుపులోకి తీసుకున్నామన్నారు. వీరిలో 47 పిటీ కేసులు నమోదు కాగా, మిగిలిన వారికి కౌన్సెలింగ్ చేశారు. అదేవిధంగా, మహిళల నుండి అందిన 27 ఫిర్యాదులను షీ టీం బృందాలు స్వీకరించాయన్నారు. భార్యాభర్తల మధ్య తలెత్తిన కుటుంబ సమస్యలను పరిష్కరించే దిశగా ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్లు, సీడిఈడబ్ల్యూ కేంద్రాలు కీలక పాత్ర పోషించాయన్నారు. ఈ కేంద్రాల ద్వారా 22 కుటుంబాలను తిరిగి కలిపి, వారి కుటుంబాల్లో వెలుగులను నింపామని డీసీపీ సృజన కరణం తెలిపారు. సైబరాబాద్ పరిధిలో వివిధ ప్రాంతాలలో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, షీ టీం బృందాలు మానవ అక్రమ రవాణా,బాలల అక్రమ రవాణా, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, మహిళలను వేధించడం, సామాజిక మాధ్యమాల ద్వారా వేధింపులు, మహిళలను నిరంతరం వెంబడించడం, భిక్షాటన, సామాజిక మాధ్యమాల ద్వారా వేధింపులు, సైబర్ మోసాలు వంటి అంశాలపై అవగాహన కల్పించామన్నారు. మొత్తం 5,821 మంది ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. అలాగే మహిళల హెల్ప్ లైన్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, డయల్ 100, సైబర్ హెల్ప్ లైన్ కోసం 1930 వంటి సేవల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించామన్నారు.

# పఠాన్ బస్తీలో డ్రైనేజీ సమస్య పరిష్కారం, రోడ్డు పనులకు శ్రీకారం

## కాంగ్రెస్ పార్టీ మల్లాపూర్ డివిజన్ నేత నెమలి అనిల్ కుమార్





**మల్లాపూర్, జనవరి 31, (తెలంగాణ దిశ) :**మల్లాపూర్ డివిజన్ పఠాన్ బస్తీలో ఇటీవల నిర్వహించిన బస్తీబాట కార్యక్రమం సందర్భంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర డ్రైనేజీ సమస్యను కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యపై వెంటనే స్పందించిన నెమలి అనిల్ కుమార్, సంబంధిత మున్సిపల్ అధికారుల తో చర్చలు జరిపి, కొత్త డ్రైనేజీ కనెక్షన్లు పూర్తిచేయించి సమస్యను పూర్తిగా పరిష్కరించారు.అదే విధంగా పఠాన్ బస్తీలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న రోడ్డు సమస్యను కూడా పరిశీలించిన ఆయన, ఈరోజు నుంచే రోడ్డు పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను గుర్తించితక్షణమే పరిష్కారం చూపడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జీ మందుముల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో విజయవంతంగా పూర్తయ్యిందని పేర్కొన్నారు. డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు రోడ్డు పనులు ప్రారంభం కావడంతో పఠాన్ బస్తీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ, నెమలి అనిల్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ సెంటర్ పరిశీలన





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 31, (తెలంగాణ దిశ) : .** మున్సిపల్ సాధారణ ఎన్నికలలో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని మూడు చింతలపల్లి మున్సిపాలిటీలో స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ సెంటర్ ను శనివారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి పరిశీలించారు. జగన్ గూడలోని తెలంగాణ మైనారిటి రెసిడెన్షియల్ పాఠశాలలో ఏర్పాటు చేస్తున్న స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ సెంటర్ ను ఎన్నికల నోడల్ ఆఫీసర్ సాంబశివరావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగాఅదనపు కలెక్టర్ మాట్లాడుతూ స్ట్రాంగ్ రూంల వద్ద తీసుకోవలసిన జాగ్రత్తలు, కౌంటింగ్ సెంటర్లలో కౌంటింగ్ టేబుళ్ల ఏర్పాటుకు సంబంధించిన అంశాలపై పలు సలహాలు సూచించారు. సెంటర్ల వద్దతగిన బందోబస్తుతో పాటు స్ట్రాంగ్ రూంల వద్ద నిరంతర పర్యవే క్షణకు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించా రు. ఈ కార్యక్రమంలో మూడు చింతలపల్లి మున్సిపల్ కమీషనర్ పవన్ కుమార్, మూడుచింతలపల్లి తహసీల్దారు ఇద్రిస్ తదితరులు పాల్గొన్నారు.

# పాపిరెడ్డి కాలనీలో ఘనంగా సమ్మక్క సారలమ్మ జాతర



**శేరిలింగంపల్లి, జనవరి 31,(తెలంగాణ దిశ) :** కూకట్పల్లి డివిజన్ పరిధిలోని ఆస్బెస్టాస్ కమాన్ వద్ద పాపిరెడ్డి నగర్ కాలనీ లో గద్దెల పై కొలువుదీరిన సమ్మక్క సారలమ్మ జాతరలో పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవార్ల ను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ అమ్మవార్ల ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో కలిసిమెలిసి జీవించాలని కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గంధం రాములు, చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి, చిరుమర్తి రాజు, కాశినాథ్ యాదవ్, చర్ల రామకృష్ణారెడ్డి, మహేష్ గౌడ్, అక్కిరెడ్డి, బాల నర్సయ్య, శ్రీకాంత్, గంగుల రాజిరెడ్డి, వావిల్ల బుగ్గయ్య, బాలు యాదవ్, శ్రీధర్ పటేల్, శ్రీనివాస్ రెడ్డి, బాలు, కిషోర్, కిరణ్ రాజేష్, సుధాకర్, టీవీ పద్మ, శోభ రెడ్డి, పద్మ, వెంకటలక్ష్మి, లతా, కవిత, రజిని, ప్రకాష్, వెంకటేష్ మేస్త్రీ, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు నామినేషన్ల తిరస్కరణ



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 31, (తెలంగాణ దిశ)** :జిల్లాలోని మూడు మునిసిపాలిటీలలో అధికారులు నలుగురు అభ్యర్థుల నామినేషన్లను తిరస్కరించారు. నామినేషన్ల గడువు ముగిసే సరికి మొత్తం 533 నామినేషన్లు దాఖలైన విషయం విధితమే. ఎల్లంపేట మున్సిపాలిటీలో ఒక నామినేషన్ అలియాబాద్ మున్సిపాలిటీలో మరో నామినేషన్ తో పాటు మూడు చింతలపల్లి మున్సిపాలిటీలో రెండు నామినేషన్లను అధికారులు తిరస్కరించారు. శనివారం నాటికి మూడు మున్సిపాలిటీలలోని 68 వార్డులకు గాను 351 మంది అభ్యర్థులు 529 నామినేషన్ సెట్లను దాఖలు చేసినట్టు తెలిపారు.

# ప్రజలు, వాకర్స్ సహకారంతో మాంజా తొలగింపు

- సైబరాబాద్ పోలీసుల స్పెషల్ డ్రైవ్






**శేరిలింగంపల్లి, జనవరి 31, (తెలంగాణ దిశ) :** ప్రజలకు గాయాలు, ప్రాణనష్టం జరగకుండా నివారించే ముందస్తు లక్ష్యంతో వీధులు, చెట్లు, విద్యుత్ స్తంభాలు, భవనాలపై కోసిన, తెగి పడిపోయి ఉన్న మాంజాను గుర్తించి తొలగించేందుకు సైబరాబాద్ పోలీసులు శనివారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్ లో ప్రజలు, వాకర్స్ స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఈ డ్రైవ్‌లో భాగంగా గచ్చిబౌలి, అమీన్ పూర్, పటాన్‌చెరు, కొల్లూరు, ఐడిఏ బొల్లారం పోలీస్ స్టేషన్‌ల పరిధిలో విస్తృతంగా ఈ స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి పోలీసులు మూడు టీమ్ లు ఏర్పడి కొండపూర్, మజీద్ బండ ప్రాంతాల్లో ప్రజల సహకారం తో చెట్లు, విద్యుత్ స్తంభాలు, రోడ్లు, భవనాలు తదితర ప్రాంతాల్లో తనిఖీలు చేశారు. ప్రమాదకర మాంజా ను వినియోగించవద్దని ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే అమీన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇలాపూర్ మైదానం, తులసివనం కాలనీలో 150 వాకర్లతో కలిసి దారాలను తొలగించారు. వీటి వాడకం చట్ట విరుద్ధమని, కొన్నా, వినియోగించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ప్రజలకు అవగాహన కల్పించారు. పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలోని మైత్రి గ్రౌండ్, సాకి చెరువు, ప్రభుత్వ ఆసుపత్రి తదితర ప్రాంతాల్లో స్థానికుల తో కలిసి ప్రజలకు అవగాహన కల్పించారు. కొల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓఆర్ఆర్ రేడియల్ రోడ్డు, ఓజోన్ హైట్స్ గ్రౌండ్ తదితర ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించారు.

ఐడిఏ బొల్లారం పోలీస్ స్టేషన్ల పరిధిలోని రోడ్లపై ఉన్న గాజు నూలును తొలగించారు. ప్రాణాంతక పతంగి నూలు తయారీ, విక్రయించినా, నిల్వ ఉంచినా లేదా వినియోగించినా చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. ఎక్కడైనా చైనా మాంజా అమ్మకాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే డయల్ 100కి లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని పోలీసులు ప్రజలను కోరారు. ఎక్కడైనా మాంజా వేలాడుతూ కనిపిస్తే జాగ్రత్తగా దాన్ని తొలగించి డిస్పోజ్ చేయాలని పోలీసులు ప్రజలకు సూచించారు.

# రైలు కింద పడి ముగ్గురు ఆత్మహత్య

## చర్లపల్లి - ఘట్‌కేసర్ మధ్య ఘటన...





**చర్లపల్లి, జనవరి 31, (తెలంగాణ దిశ) :**చర్లపల్లి–ఘట్‌కేసర్ రైల్వే స్టేషన్ల మధ్య ఎంఎంటీఎస్ డౌన్ లైన్‌లో శనివారం తెల్లవారుజామున విషాద ఘటన చోటుచేసుకుంది. రైలు కింద పడి ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం రేపింది. శనివారం ఉదయం సుమారు 2.30 గంటల సమయంలో చర్లపల్లి సెక్షన్ పరిధిలోని కిలోమీటర్ నంబర్ 206/48 వద్ద గూడ్స్ రైలు లోకో పైలట్ వాకీటాకీ ద్వారా సమాచారం అందించారు. రైల్వే పట్టాలపై ఒక పురుషుడు, ఇద్దరు మహిళలు రైలు కింద పడి మృతి చెందినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే ఐపీఎఫ్, చర్లపల్లి, ఏఎస్ఐపీఎఫ్ బిఎస్.రావు, జీఆర్పీ సిబ్బంది శ్రీ సాయి ఈశ్వర్ గౌడ్, మాదవ్ (ఎస్ఐ) ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. రైల్వే పట్టాల మధ్యలో మూడు మృతదేహాలు తీవ్ర గాయాలతో పడి ఉన్నట్లు గుర్తించారు. మృతులను బోడుప్పల్, హరితహరణం కాలనీకి చెందిన పి. విజయ (38), పి. చేతన రెడ్డి, విశాల్ గా గుర్తించారు. గూడ్స్ రైలు లోకో పైలట్ సమాచారం ప్రకారం ఇది ఆత్మహత్య ఘటనగా పోలీసులు భావిస్తున్నారు. మృతుల వద్ద ఎలాంటి రైల్వే ప్రయాణ టికెట్లు లేకపోవడంతో పాటు విలువైన వస్తువులు కూడా లభించలేదని జీఆర్పీ పోలీసులు తెలిపారు. ఘటన అనంతరం ఆర్పీఎఫ్, జీఆర్పీ సంయుక్తంగా జాయింట్ అబ్జర్వేషన్ రిపోర్ట్ తయారు చేసి, మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై జీఆర్పీ సికింద్రాబాద్ క్రైమ్ నంబర్ 57/2026 కింద బిఎన్ఎస్ఎస్ సెక్షన్ 194 ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# శిల్పారామంలో ముగిసిన 'గాంధీ శిల్ప బజారు'





**మాదాపూర్, జనవరి 31, (తెలంగాణ దిశ) :**మాదాపూర్ లో ఈరోజుతో చత్తీస్గఢ్ రాష్ట్రానికి చెందిన హస్తకళ ఉత్సవ్ "గాంధీ శిల్ప బజార్" ముగిసింది. గత పది రోజులనుండి నిర్వహించిన మేళ లో సందర్శకులు హస్తకళాకారులను ప్రోత్సహించారు. ట్రైబల్ కళాకారుల ఉత్పత్తులు బస్తర్ మెటల్ క్రాఫ్ట్, మెటల్ జ్యువలరీ, గృహోపకరణాలు, చీరలు, డ్రెస్ మెటీరియల్స్ మరి అందుబాటులో ఉన్నాయి. ఈరోజు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా డాక్టర్ విన్నీల రావు గారి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో రామాయణ శబ్దం, ధనశ్రీ తిల్లాన, భో శంభో, జతిస్వరం, రాజా రాజేశ్వరి, బృందావన నిలయే, బ్రహ్మాంజలి, కొలువైతివారంగా సాయి, ఒకపరి కొకపరి, చందాన చర్చిత, ప్రహ్లాద పట్టాభిషేకం, అతి నిరుపమా, శివ తాండవం అంశాలను గాయత్రీ, రాణీత, అనన్య, హంసిక లక్ష్మి ప్రసన్న, ఆరాధ్య, గీతికా, యోషా, పూర్వీక, అక్షర, వివేకా, శివాని మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# సప్తగిరి ఎన్‌క్లేవ్‌లో రూ. 20 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం





**కాప్రా, జనవరి 31,(తెలంగాణ దిశ) :**కాప్రా డివిజన్ పరిధిలోని సప్తగిరిఎన్‌క్లేవ్‌లో రూ.20లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. భవిష్యత్తులో కూడా అవసరమైన అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు బైరీ నవీన్ గౌడ్, కాలనీ అధ్యక్షులు రమాకాంత్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, కార్యదర్శులు విజయ్, శ్రీకాంత్, ఖజాంచి శర్మ, అలాగే రమణ, మురళి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# సంపాదకీయం

## నో కింగ్స్ ఉద్యమం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 2.0 పాలనపై ఏడాది తిరగకుండానే అమెరికాన్లు తిరుగుబాటు షురూ చేశారు. 2025, జనవరి 20న ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. మొదటి రోజు నుంచే సంచలన నిర్ణయాలు. అడ్మినిస్ట్రేటివ్ ఆర్డర్లు జారీ చేస్తూ అందరిలో భయం సృష్టించారు. రోజురోజుకూ తన పరిధిని మించి నిర్ణయాలతో ఇటు అమెరికన్లు.. అటు ప్రపంచ దేశాలు నిత్యం భయపడుతున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా వ్యతిరేక శక్తులు పెరుగుతున్నాయి. తన నిర్ణయమే ఫైనల్ అన్నట్లు ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా ఇదే తరుణంలో ట్రంప్ వేధింపులతో విసిగిపోయిన అమెరికన్లు ట్రంప్‌కు వ్యతిరేకంగా ఉద్యమం మొదలు పెట్టారు. అక్టోబర్ 18న అమెరికా అంతటా, అలాగే మిత్ర దేశాల్లోనూ 'నో కింగ్స్' పేరుతో భారీ నిరసనలు జరిగాయి. ఇది కేవలం రాజకీయ కార్యక్రమం కాదు.. రాజ్యాధికారానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే ఉద్యమంగా నిరసనకారులు పేర్కొంటున్నారు. దాదాపు 2,700 నగరాల్లో ఆందోళనలు జరగడం అమెరికా అధ్యక్షుడిపై వ్యతిరేకతకు అద్దం పడుతోంది. ఇందులో సుమారు 70 లక్షల మందికి పైగా పాల్గొన్నారు. ఈ ఉద్యమానికి ప్రేరణ.. 2016లో ప్రారంభమైన 'ఇండివైజబుల్' అనే సంస్థ నుండి వచ్చింది, ఇది మొదట ట్రంప్ అనుసరించే విధానాలకు వ్యతిరేకంగా ఏర్పడింది. ఇప్పుడు, వేలాది సంస్థలు కలిసి ఈ ఉద్యమానికి దిశానిర్దేశం చేస్తున్నాయి. అమెరికన్ సివిల్ లిబర్టీస్ యూనియన్, టీచర్స్ ఫెడరేషన్, మూవ్ ఆన్ వంటి సంస్థలు ఇందుకు తోడ్పడుతున్నాయి. తాజాగా ఉద్యమకారులు.. ఒక కొత్త సూత్రాన్ని ప్రవేశపెట్టారు. దేశంలో కనీసం 3.5 శాతం ప్రజలు స్థిరంగా వీధుల్లోకి దిగితే ప్రభుత్వం మారే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. ఇది ఎరికా చెనోవెత్, మారియా స్టీఫెన్ వంటి రాజకీయ శాస్త్రవేత్తల పరిశోధన ఆధారంగా రూపొందించారు. ఈ సిద్ధాంతం ఉద్యమానికి శాస్త్రీయ చట్టబద్ధతను ఇచ్చినా, దానికీ పరిమితులు ఉన్నట్టు నిపుణులు కూడా సూచిస్తున్నారు. ప్రజలు, స్వతంత్ర సంస్థలు ట్రంప్‌పై అనేక ఆరోపణలు చేస్తున్నారు. పాలనా తీరుపై అభ్యంతరాలు చెబుతున్నారు. వలసదారుల నిర్బంధం, బహిష్కరణను వ్యతిరేకిస్తున్నారు. రాజ్యాంగ సంస్థలపై ఆధిపత్యం చెలాయించడాన్ని నిరసిస్తున్నారు. నేషనల్ గార్డ్స్‌ను నగరాలకు నియమించడాన్ని తప్పు పడుతున్నారు. ప్రజా ధనాన్ని తన సొంత అవసరాలకు వాడుకోవడంపై మండిపడుతున్నారు. కోర్టుల తీర్పులను లెక్కచేయకపోవడంపైనా జనాగ్రహం పెల్లుబిగుస్తోంది. పెట్టుబడిదారుల అనుకూల ఆర్థిక విధానాలు ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఉన్నట్లు అమెరికన్లు భావిస్తున్నారు. ఈ చర్యల వల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థ కుదేలవడంతోపాటు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. వినియోగదారులపై విపరీమైన భారం పడుతోంఇక నిరసనలపై ట్రంప్ స్పందిస్తూ.. 'వాళ్లు నన్ను రాజు అంటున్నారు, కానీ నేను కాను' అని ట్రంప్ వ్యాఖ్యానించినప్పటికీ, ఆయన స్వయంగా షేర్ చేసిన ఏఐ వీడియో ప్రపంచవ్యాప్తంగా విమర్శలకు దారితీసింది. ఆ వీడియోలో ఆయనను రాజుగా చూపిస్తూ నిరసనకారులపై దూషణ చేయడంపై జనం మరింత ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ వీడియో ద్వారా అధ్యక్షుడి భాషను కాకుండా, అహంకారంగా ప్రజలు భావిస్తున్నారు. ట్రంప్ పెట్టిన ప్రారంభ హెచ్చరిక రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై సైకాలజికల్ ప్రెజర్ సృష్టించే ప్రయత్నంగా విశ్లేషకులు భావిస్తున్నారు. ఉక్రెయిన్‌కు అత్యాధునిక దాడి సామర్థ్యమున్న క్షిపణులు అందిస్తామని చెప్పడం ద్వారా అమెరికా మళ్లీ విధేయత చూపించే ప్రయత్నం చేసింది. అయితే ఆ ప్రకటన తర్వాత మాస్కో నుంచి తీవ్రమైన హెచ్చరికలు వచ్చాయి. "ఉక్రెయిన్కు క్షిపణులు ఇస్తే, రష్యా?అమెరికా సంబంధాలకు తిరిగిపోని నష్టం జరుగుతుంది" అని పుతిన్ స్పష్టంగా వార్నింగ్ ఇచ్చాడు. దెబ్బకు ట్రంప్ వెనక్కు తగ్గారు. ఓవల్ ఆఫీసులో ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ?కతో సమావేశమైతో మహాక్ క్షిపణుల అంశంపై మాట్లాడారు. జెలెన్స్కీ?క, "అవి లభిస్తే పుతిన్ శాంతి చర్చలను సీరియస్‌గా తీసుకుంటాడు" అని అభిప్రాయపడ్డారని అమెరికా మీడియా పేర్కొంది. కానీ ట్రంప్ మాత్రం "ప్రస్తుత సమయంలో అమెరికా నిల్వలను తగ్గించలేను. నా ప్రాధాన్యం యుద్ధాన్ని ముగించడం" అని స్పష్టంగా చెప్పారని సమాచారం. ఈ అభిప్రాయం ఆయన కొత్త విధానంగా భావిస్తున్నారు. పుతిన్‌తో జరిగిన ఇటీవల భేటీ కూడా ఈ మార్పుకు కారణమని వాస్తవాలు సూచిస్తున్నాయి. ట్రంప్, రష్యా సహకారం లేకుండా ఉక్రెయిన్ శాంతి సాధ్యం కాదనే నిర్ధారణకు వచ్చినట్లు తెలుస్తోంది. అందుకే ఆయుధాలు పంపడంపై కాకుండా శాంతి చర్చలకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. దీని వెనుక మరో అంశం కూడా ఉంది. అమెరికా అంతర్గత రాజకీయ ఒత్తిడి. కాంగ్రెస్‌లో కొందరు సెనేటర్లు యుక్రెయిన్‌కు ఆయుధాలు పంపడాన్ని వ్యతిరేకిస్తున్నారు. దీంతో ట్రంప్ నిర్ణయానికి రాజకీయ మద్దతు కూడా లభిస్తోంది. ట్రంప్ పదే పదే మాట మార్చుతున్నారని విమర్శలు వస్తున్నా, ఆయనకు ఇది ఒక ప్రతిస్పందనాత్మక దౌత్యతంత్రం కావచ్చని విశ్లేషకులు చెబుతున్నారు. హెచ్చరికల ద్వారా రష్యాను భయపెట్టే ప్రయత్నం చేస్తూ, చివర్లో వెనక్కు తగ్గడం ద్వారా శాంతి ఆదిపత్యం చూపే వ్యూహం అవుతుందేమో అన్న అభిప్రాయం కూడా ఉంది. అయితే ఈ యూటర్న్ ఆయన విశ్వసనీయతకు దెబ్బతీస్తోంది. ప్రపంచ నేతగా సామరస్యానికి బదులు అయోమయం సృష్టిస్తున్నారనే విమర్శలు పెరుగుతున్నాయి. 'నో కింగ్స్' ఉద్యమం ఒక స్పష్టమైన సందేశం ఇస్తోంది.. వ్యక్తి పూజను వీడి.. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టారు. ప్రస్తుతం రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అమెరికా విభజన దశను ఎదుర్కొంటోంది. ఇలాంటి సమయంలో ప్రజల నిరసన శక్తి తక్షణ ప్రభావం చూపకపోయినా, ఇది ట్రంప్ సామ్రాజ్యాన్ని కూల్చి ఒక చారిత్రాత్మక మలుపు కావచ్చని విశ్లేషకులు చెబుతున్నారు.

## డబుల్ బెడ్ రూం ఇండ్ల పనులను

# వేగవంతం చేయాలి



- అన్ని మౌలిక వసతులతో త్వరలోనే లబ్ధిదారులకు కేటాయిస్తాం
- కుత్బుల్లాపూర్ లో 4000 డబుల్ బెడ్ రూం ఇండ్లు
- గాగిల్లాపూర్ కాలనీకి అప్రోచ్ రోడ్ - గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి విపి.గౌతం
- కుత్బుల్లాపూర్ లోని పలు ప్రాంతాల్లో విస్తృత పర్యటన

**కుత్బుల్లాపూర్, జనవరి 31, తెలంగాణ దిశ)** :జిహెచ్ఎంసి పరిధిలో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్ల కాలనీల్లో కొనసాగుతున్న పనులన్నింటినీ త్వరితగతిన పూర్తి చేయాలని గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి విపి. గౌతం అధికారులను ఆదేశించారు. కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో నిర్మాణంలో ఉన్న సుమారు 4000 ఇండ్ల పనులను, దాదాపుగా రూ. 300 కోట్ల అంచనా వ్యయంతో కొనసాగుతున్న పనులను క్షేత్ర స్థాయిలో పర్యటించి సమీక్షించారు. శనివారం నాడు ఆయన భౌరంపేట, గాగిల్లాపూర్, దుండిగల్ ప్రాంతాల్లోని డబుల్ బెడ్ రూం ఇళ్ల కాలనీల్లో విస్తృతంగా పర్యటించారు. ప్రతి కాలనీలోనూ మౌలిక సదుపాయాలతో పాటు, పాఠశాల, పార్కు, అంగన్ వాడీ, రేషన్ షాపుల వంటివి తప్పనిసరిగా ఉండేలా చూడాలని, ఆహ్లాదకర వాతావరణంలో ప్రజలు నివసించేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కాలనీలను బహుళ అంతస్తుల్లో బ్లాకులుగా నిర్మిస్తున్నందున, ప్రతి బ్లాక్ ను ఒక ప్రాజెక్టుగా తీసుకుని ప్రణాళికా బద్ధంగా పనులన్నింటినీ పూర్తి చేయాలని ఆదేశించారు. తొలుత భౌరంపేటలో వివిధ దశల్లో ఉన్న 15 బ్లాకుల్లోని 1620 ఇండ్ల పనులను పరిశీలించారు. ఈ పనులను బ్లాకుల వారీగా పూర్తి చేయాలని, డ్రైనేజీ, వాటర్ వర్క్స్, విద్యుత్ సంబంధిత పనులను వెంటనే చేపట్టాలని సూచించారు. అలాగే ఇక్కడ నివసించే వారి సౌకర్యార్థం నిర్మిస్తున్న షాపులను కూడా తగినంత విస్తీర్ణంలో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని కాంట్రాక్టర్లకు సూచించారు. వీలైనంత త్వరగా వీటిని పూర్తి చేస్తే, లబ్ధిదారులకు అలాట్ చేస్తామని స్పష్టం చేశారు. అటు తరువాత ఆయన గాగిల్లాపూర్ లోని రెండు ప్రాజెక్టులను సందర్శించి, అక్కడి పనుల పురోగతిపై సంతృప్తిని వ్యక్తం చేశారు. ఇక్కడ స్థానికులకు కల్పిస్తున్న సదుపాయాలపై ఆరా తీసి, ఈ కాలనీల్లో పునరావాసం కింద కేటాయించవలసిన వారికి తొలి ప్రాధాన్యంతో ఇండ్ల కేటాయింపు ప్రక్రియను చేపట్టాలని ప్రత్యేక కార్యదర్శి విపి గౌతం పేర్కొన్నారు. ఈ కాలనీకి సంబంధించి అప్రోచ్ రోడ్ సరిగా లేని విషయాన్ని గమనించి ఇందుకు సంబంధించిన పనులను వెంటనే చేపట్టాలని స్థానిక మున్సిపల్ అధికారులకు చెప్పారు. అటు తరువాత దుండిగల్ లో నిర్మాణంలో ఉన్న 864 ఇండ్ల పురోగతిని సమీక్షించారు. కాగా డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలు, ఆయా కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పన పనులపై ఏమైనా ఇబ్బందులు ఎదురైతే తన దృష్టి తీసుకుని వస్తే ఆయా విభాగాల ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని ఆయన తెలిపారు. ఈ పర్యటనలో హౌసింగ్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు ఎం. చైతన్య కుమార్, పి. బలరాం, జి. విజయకుమార్, మేడ్చల్ మల్కాజిగిరి ప్రాజెక్టు డైరక్టర్ రమణమూర్తి, జిహెచ్ఎంసి అధికారులు పివి. రవీందర్, స్థానిక తహశీల్దార్ తదితరులు పాల్గొన్నారు.



### ప్రభుత్వ స్థలాలు కబ్జా కాకుండా చర్యలు

నగరంలోని ముఖ్యమైన ప్రాంతాల్లో రాజీవ్ స్వగృహ, హౌసింగ్ బోర్డుకు ఉన్న భూములన్నిటికీ ప్రహరీ గోడల నిర్మించాలని అవి అన్యాక్రాంతం కాకుండా నిరంతరం పర్యవేక్షించాలని గృహనిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి విపి. గౌతం అధికారులను ఆదేశించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని గాజులరామారం, భౌరంపేట ప్రాంతాల్లో రాజీవ్ స్వగృహ, హౌసింగ్ బోర్డుకు చెందిన పలు అపార్ట్ మెంట్ టవర్లను, ఓపెన్ ప్లాట్లను, ఇతర భూములను సందర్శించారు. ప్రాంతాల్లో ఈ రెండు సంస్థలకుసుమారు 40ఎకరాలకు పైగా ఖాళీ భూములున్నాయి. వీటన్నింటినీ నిశితంగా పరిశీలించి ఇవి అన్యాక్రాంతం కాకుండా ప్రహరీ గోడలను నిర్మించాలని కోరారు. సెక్యూరిటీ గార్డులను కూడా నియమించాలని స్పష్టమైన ఆదేశాలిచ్చారు. బాచుపల్లి ప్రాంతంలో రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ కు చెందిన భూముల్లోని ఆక్రమణలను హైడ్రా సిబ్బంది ఇటీవల కూల్చి వేశారు. ఆ ప్రాంతాలను పరిశీలించి ఇకపై ప్రభుత్వ భూముల పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని హౌసింగ్ బోర్డు, రాజీవ్ స్వగృహ అధికారులకు సూచించారు.

## రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌లో మెరిసిన ఎంఎల్ఆర్ ఐటీ, గుండ్లపోచంపల్లి విద్యార్థులు




**హైదరాబాద్, జనవరి 31, (తెలంగాణ దిశ) :** అగస్త్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్వేషణ ప్రోగ్రామ్‌లో భాగంగా ఖైరతాబాద్‌లోని విశ్వేశ్వరయ్య భవన్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌లో ఎంఎల్ఆర్ ఐటీ కళాశాల విద్యార్థులతో పాటు గుండ్లపోచంపల్లి ప్రభుత్వ పాఠశాల తొమ్మిదవ తరగతి విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈ సైన్స్ ఫెయిర్‌లో రాష్ట్ర వ్యాప్తంగా పాల్గొన్న 42 కాలేజీలు, పాఠశాలల ఎగ్జి బిట్ల మధ్య పోటీగా నిర్వహించిన ప్రదర్శనల్లో మొదటి బహుమతిగా రూ. 30 వేల నగదు బహుమతిని ఎంఎల్ఆర్ ఐటీ విద్యార్థులతో పాటు గుండ్ల పోచంపల్లి విద్యార్థులు కె. సందీప్, పి. దుర్గా ప్రసాద్ గెలుచుకున్నారు.
విద్యార్థులు రూపొందించిన సైన్స్ మోడల్ బోర్‌వెల్ రెస్క్యూ బోటెక్స్ ను జ్యూరీ సభ్యులు విశేషంగా ప్రశంసించారు. వారి ఆలోచనా సామర్థ్యం, నూతన సాంకేతిక వినియోగం అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ విజయం నేపథ్యంలో త్వరలో బెంగుళూరులో జరగనున్న నేషనల్ లెవెల్ సైన్స్ ఫెయిర్‌కు ఈ విద్యార్థులు రాష్ట్రానికి ప్రతినిధులుగా హాజరుకానున్నారు. అగస్త్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే అన్వేషణ ప్రోగ్రామ్ అనేది విద్యార్థులలో శాస్త్ర సాంకేతికతపై ఆసక్తి పెంచి, అనుభవ పూర్వక అభ్యసన ద్వారా వారిలో సృజనాత్మకత, విశ్లేషణాత్మక ఆలోచనను పెంపొందించే శాస్త్ర, ఇంజనీరింగ్ ఫెయిర్ ను ఏర్పాటు చేశారు. ఇది మొబైల్ ల్యాబ్‌లు, ఇన్నోవేషన్ హబ్‌లు, డిజైన్ థింకింగ్ వంటి విభిన్న కార్యక్రమాలతో దేశ వ్యాప్తంగా విద్యార్థులకు చేరవేస్తుంది. వారిని భవిష్యత్ ఆవిష్కర్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో పనిచేస్తుంది. విద్యార్థుల ఈ ఘనతపై ఉపాధ్యాయులు, నిర్వాహకులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి




- జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి -31, (తెలంగాణ దిశ)** :మున్సిపల్ సాధారణ ఎన్నికలలో భాగంగా ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు ఎన్నికల నిర్వహణ విధులలో ఏవేని సందేహాలున్న హ్యాండ్ బుక్ ద్వారా, జోనల్ ఆఫీసర్లతో నివృత్తి చేసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి సూచించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పిఓ, ఎపిఓలకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణ తరగతులను అర్థం చేసుకుని ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై పరిపూర్ణమైన అవగాహనను ఏర్పర్చుకోవాలని కోరారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనల గురించి స్పష్టంగా తెలుసుకోవాలని సూచించారు. ఇవి బ్యాలెట్ బాక్స్ ఎలక్షన్స్ కాబట్టి చాలా జాగ్రత్తగా వ్యవహారించాలన్నారు. మొత్తం ఓటింగ్ లెక్కలు సరిగ్గా నిర్ధారించుకోవాలని, అందులో ఆడ, మగ ఓటర్ల లెక్కింపులో తప్పులేకుండా రిజిస్టర్ తో పాటు ట్యాలీ అయ్యేలా చూడాలన్నారు. ఎలక్షన్ కమీషన్ ఇచ్చిన ప్రతి ప్రొఫార్మా ముఖ్యమైనదని, అందులో ప్రతి ప్రొఫార్మా పూరించి జాగ్రత్తగా అందించాలన్నారు. ఎవరితోను వాదనలు చేయకుండా ప్రశాంతంగా ఓటింగ్ పూర్తి చేయాలన్నారు. ఏదైన సమస్యాత్మకంగా ఉందనిపిస్తే పోలీసు వారికి, జోనల్ ఆఫీసర్లకు సమాచారం అందించాలన్నారు. పోలింగ్ బూతులలో అవసరమైన మౌలిక సదుపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ నిర్వహణ నోడల్ అధికారి విజయ్ కుమారి, మాస్టర్ ట్రైనర్లు మురళీ, వేణు , పిఓలు, ఎపిఓలు పాల్గొన్నారు.



# ‘సనాతన’ ఉన్మాదం..!

దేశ సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్‌పై సనాతనధర్మోన్మాదం తలకెక్కించుకున్న న్యాయవాది బూటు విసిరి దాడికి యత్నించిన అత్యంత ఆందోళనకర ఘటన ప్రస్తుతం దేశంలో నెలకొన్న దుస్థితిని తెలుపుతుంది. అత్యున్నత న్యాయస్థానంలో, అదీ ఒక కేసు విచారణ సందర్భంగా వాదనలు జరుగుతుండగా దుండగ మనస్తత్వం నిలువెల్లా నింపుకున్న ఒక లాయర్ ఎలాంటి జంకు భయం లేకుండా చీఫ్ జస్టిస్ పోడియం వైపుదూసుకెళ్లి దాడికి తెగబడటాన్ని తీవ్రంగా పరిగణించాలి. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకొని పోలీసులకు అప్పగించారు. ఈ హఠాత్పరిణామంతో కోర్టులో తీవ్ర గందరగోళం నెలకొనగా, ఇటువంటి బెదిరింపులు తనను ప్రభావితం చేయబోవని గవాయ్ చూపిన నిబ్బరం న్యాయవ్యవస్థపై గౌరవాన్ని, మన జ్యుడీషియరీ ధృఢత్వాన్ని ఇనుమడింపజేసింది.

కాగా దాడి చేసిన వ్యక్తి సనాతన ధర్మానికి అవమానం జరిగితే సహించబోమం టూ కోర్టు హాలులో చేసిన నినాదాలనుబట్టి దాడికి ప్రేరణ ఏమిటో, ఎవరో సులభంగానే బోధ పడుతుంది. జస్టిస్ గవాయ్‌పై దాడి ఉదంతంపై దేశ వ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. రాజ్యాంగ రక్షణను అభిలషించే ప్రతి ఒక్కరూ చీఫ్ జస్టిస్‌పై దాడిని ఖండించాలి. జస్టిస్ గవాయ్ పై దాడి ఘటన అదేదో సాదాసీదా యాదృచ్ఛికంగా చోటు చేసుకున్నది కాదు. కేవలం ఒక వ్యక్తి పిచ్చి అంతనకన్నా కాదు. వందేళ్ల ఆర్ఎస్ఎస్, పరివారం ప్రజల మెదళ్లకు ఎక్కించిన విద్వేష విషం.

ప్రజల్లో మత విభజన సిద్ధాంత భావజాల వ్యాప్తిని ఘటన ప్రతిబింబిస్తుంది. కేంద్రంలో మోడీ ప్రభుత్వం వచ్చాక వ్యవస్థల ధ్వంసం సైద్ధాంతికం గా ఒక పథకం ప్రకారం సాగుతోంది. న్యాయ వ్యవస్థను సైతంవదిలిపెట్ట లేదు.జస్టిస్ గవాయ్ పై దాడి రాజ్యాంగానికి, ప్రజలకు అవమానం. సనాతన ధర్మాన్ని మోడీ ప్రభుత్వం భుజానికెత్తుకొని ప్రచారం చేస్తున్న తరుణంలో, జస్టిస్ గవాయ్ పై దాడుల వంటివే సనాతనధర్మమా?మోడీ, బిజెపి సమాధానం చెప్పాలి. మన రాష్ట్రం లో సనాతన ధర్మంపై ప్రచారం చేస్తున్న జనసేనాని పవన్ కళ్యాణ్, చీఫ్ జస్టిస్‌పై సనాతన వాది దాడిని ఖండిస్తారా, లేక మద్దతిస్తారో స్పష్టం చేయాలి. గవాయ్ పై దాడిని తరతమ భేదం లేకుండా పార్టీలు, సంస్థలు, వ్యక్తులు నిరసిస్తుండగా, ఇప్పటి వరకు బిజెపి, మోడీ ప్రభుత్వం నుంచి ఎలాంటి బహిరంగ స్పందన వెలువడలేదు. దీన్నిబట్టి దాడిని పరోక్షంగా స్వాగతిస్తున్నారనుకోవాలి. జస్టిస్ గవాయ్ దళిత కులానికి చెందిన వారైనందున, సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ అయిన దగ్గర నుంచీ సంఘ్ పరివారం, బిజెపి ఆయన్ని లక్ష్యంగా చేసుకొని వ్యతిరేక ప్రచారం లంకించుకున్నాయి. చీఫ్ జస్టిస్ బాధ్యతలు స్వీకరించాక మే నెలలో తొలిసారి స్వంత రాష్ట్రం ముంబరు పర్యటనకు వెళ్లినప్పుడు, అక్కడి బిజెపి ప్రభుత్వం కనీస ప్రొటోకాల్ పాటించకుండా ఘోరంగా అవమానపర్చింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డిజిపి, ముంబరు పోలీస్ కమిషనర్ వంటి ముఖ్య అధికారులు గవారు పర్యటనకు ఉద్దేశపూర్వకంగా డుమ్మాకొట్టారు. అనంతరం పొరపాటు జరిగిందని మహారాష్ట్ర సర్కార్ సుప్రీం కోర్టు ముందు తప్పు ఒప్పుకొని విచారం వ్యక్తం చేయాల్సి వచ్చింది. జస్టిస్ గవాయ్ తల్లిదండ్రులపై మహారాష్ట్రలో నిసంఘ్ పరివార్ మూకలు సోషల్‌మీడియాలో వ్యతిరేక ప్రచారం చేస్తుండటంపై వారు బహిరంగంగా నిరసన తెలియజేశారు.

మహారాష్ట్రలోని అమరావతిలో నిర్వహించిన ఆర్ఎస్ఎస్ శతవార్షికోత్సవానికి రావాలన్న ఆహ్వానాన్ని తిరస్కరిస్తున్నట్లు గవాయ్ తల్లి ప్రకటించారు. బీహార్ ఓటర్ల సవరణ, గవర్నర్ల వ్యవహారశైలి తదితరాలపై గవాయ్ జారీ ఉత్తర్వుల నేపథ్యంలో రాజకీయ కారణాలు కూడా ఆయనపై దాడికి పురిగొల్పి ఉండవచ్చు.

ఉద్దేశపూర్వకంగానే సంఘ్‌పరివారం, బిజెపి పగబట్టి వెంటబడి వేధిస్తున్నాయని అర్థమవుతుంది. ఎంతటి వారినైనా వదిలిపెట్టబోమన్న పరివార్ హెచ్చరికగా గవాయ్ పై దాడిని పరిగణించాలి. విభజన, విషపూరిత రాజకీయాల ప్రభావంతో సాగుతున్న విద్వేష చర్యలను అందరూ కలిసి సమర్థవంతంగా ఎదుర్కోవాలి.

# సరిహద్దులు దాటుతున్న సబ్సిడీ బియ్యం..!



**జయశంకర్ ,తెలంగాణ దిశ:** ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన సన్నబి య్యం పథకం స్మగ్లర్లకు వరంలా మారింది. సబ్సిడీ బియ్యం సరిహద్దులు దాటుతున్న రాష్ట్ర సరిహద్దుల్లోని అధికారుల్లో చలనం లేదు. కాళ్ళు లేని బియ్యం స్మగ్లర్ యదేచ్ఛగా పేదల బియ్యంను లారీల్లో తరలిస్తున్న కండ్లున్న అధిక్షరులకు కనిపించడం లేదా అని ప్రజలు ప్రశ్నింస్తున్నారు. పిడిఎస్‌రైస్ అక్రమ సరఫరాలో సమూల మార్పులు తీసుకొచ్చిన అక్రమ వ్యాపారం మాత్రం ఆగడం లేదు. పొరుగు రాష్ట్రాల్లో దొడ్డు బియ్యానికి ఎక్కువ డిమాండ్ ఉండడంతో ఇంతకాలం స్మగ్లర్లు ఇష్ట రాజ్యాంగా నడిపింది. అయితే రేషన్ షాపుల ద్వారా దొడ్డు బియ్యానికి బదులుగా సన్నబియ్యం సరఫరా చేసినట్లయితే లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుం టారని భావించింది రాష్ట్ర ప్రభుత్వం. ఇందులో భాగంగా సన్న బియ్యం సరఫరాచేయడం మొదలుపెట్టింది. ఆహార భద్రతల కార్డులు ఉన్నవారికి సన్న బియ్యం సరఫరా చేస్తుండడంతో అవి దారి మల్లె అవకాశం ఉండదని వేసిన అంచనాలు మహారాష్ట్రకు చెందిన ఒక బడా అక్రమ రేషన్ బియ్యం వ్యాపారి తలకిందుల చేసి ప్రభుత్వాన్ని బురిడీ కొట్టించాడు. గతంలో 18రూపాయలకు కిలో చొప్పున దొడ్డుబియ్యం కొనుగోలు చేసిన అక్రమ వ్యాపారస్తులు సన్నబియాన్ని మాత్రం 24రూపాయల చొప్పున కొనుగోలు చేస్తున్నట్టుగా సమాచారం. సన్నబియ్యానికి పొరుగు నే ఉన్న మహారాష్ట్రలో అంతగా డిమాండ్ లేనప్పటికీ తెలంగాణలోని రేషన్ షాపుల ద్వారా సరఫరా అవుతున్న బియ్యం మాత్రం నల్ల బజారుకుతరలిపోతూనే ఉన్నాయి, గతంలో 80నుండి 90శాతం దొడ్డు బియ్యం స్మగ్లర్ల ద్వారా రవాణా కాగా ఇప్పుడు 40 శాతం వరకు పిడిఎస్ రైస్ అక్రమ రమణా అవుతున్నట్టుగా సమాచారం. సన్న బియ్యం సరఫరా చేస్తున్నప్పటికీస్మగ్లింగ్ జరుగుతుందన్న సమాచారం అందుకున్న తెలంగాణసివిల్ సప్లై విజిలెన్స్ విభాగం అధికారులు మొదట్లో దాడులు చేశారు. రేషన్ దుకాణాలకు చేరాల్సిన సన్న బియ్యం కూడా దారి మల్లుతున్నాయని రెడ్ హ్యాండెడ్గా పట్టుకుని నిరూపించారు. అయితే ఆ తర్వాత విజిలెన్స్ అధికారులు దాడులు నామమాత్రం కావడంతో నెమ్మదిగా వ్యాపారులు సన్నబియ్యాన్ని కూడా కొనుగోలు చేసేందుకు తమ పావులు కదుపుతున్నారు. మహారాష్ట్రలోని గడ్చిరోని జిల్లా సిరోంచ తాలూకా కేంద్రానికి మంచిర్యాల జిల్లా చెన్నూరు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ పూర్ ప్రాంతం మీదగా సన్న బియ్యం సరఫరా అవుతున్నట్టుగా ప్రచారం జరుగుతుంది. గతంలో మాదిరిగానే కమిషన్ ఏజెంట్లు ఏర్పాటు చేసుకున్న బడా వ్యాపారస్తుడు వారికి కిలోకు రెండు వరకు కమిషన్ ఇచ్చాడని తెలిసింది. రేషన్ షాపుల ద్వారా సరఫరా అవుతున్న సన్నబియ్యాన్ని సేకరించేందుకు సదరు వ్యాపారుల నెట్వర్క్ అన్ని గ్రామాల్లో పనిచేస్తునట్టుగా తెలుస్తోంది సరిహద్దులు గ్రామాలు చేరుకున్న రేషన్ బియ్యం గోదావరి నది దాటి సిరోంచకు తరిపోతున్నాయి,మహారాష్ట్రలోని వివిధ పట్టణాలలో బహిరంగ ంగా మార్కెట్లో విక్రయిస్తున్నట్లు సమాచారం ఆసిఫాబాద్ జిల్లాలోని ఓ ప్రాంతానికి కూడా రేషన్ బియ్యం సేకరిస్తున్నట్టుగా ప్రచారం జరుగుతుంది. మంచి ర్యాలీ ఆసిఫాబాద్ మార్గమధ్యలో ఓ రైల్వే స్టేషన్ సమీపంలో రేషన్ బియ్యంసేకరించి వ్యాపారులు దర్జాగా తమ దందా కొనసాగిస్తున్నారని ప్రచారంజరుగుతోంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి రేషన్ బియ్యం ఈ ప్రాంతానికి చేరుతున్న తర్వాత వాటి సంచులు మార్చి బహిరంగ మార్కెట్లో 40 రూపాయల కిలో లేదా 45 రూపాయల కు విక్రయిస్తున్నట్టుగా సమాచారం, అయితే మహారాష్ట్రలోని సిరోంచకు తెలంగాణలోనీ మంచిర్యాల ఆసిఫాబాద్ రహదారిలోని రైల్వే స్టేషన్ సమీపంలో రెండు షెల్టర్లు పాయింట్లు కూడా ప్రధాన రహదారులుగా సమీపంలోఏర్పాటు చేసుకొని దందాకొనసాగిస్తున్నారని తెలిసిం ది.పిడిఎస్ రైస్ దందాల్లో పోలీసులు మామూల్లు అడుగుతున్నా రని చేతులు తడపాలని డిమాండ్ చేస్తున్నారని వ్యాపారులు అవినీతి నిరోధక శాఖ అధికారులను ఆశ్ర యించినట్లు సందర్భాలు ఉన్నాయి, లంచం ఇస్తూ పోలీసులుఅధికారులను రెడ్ హ్యాండెడ్గా రేషన్ బియ్యం స్మగ్లింగ్ చేస్తున్న వ్యాపారులు ఏసీబీ పట్టించిన సంఘటనలు ఉన్నాయి. వీటి ఆధారంగా సివిల్‌సప్లై విజిలెన్స్ విభాగం దర్యాప్తు ఎందుకు చేయడంలేదన్నది కూడా అంతుచిక్కకుండా పోతుంది. రేషన్ బియ్యం అంత పెద్ద మొత్తంలో ఎక్కడకు తరలిపోతున్నాయి. అసలు ఆవ్యాపారి ఆబియ్యాన్ని అంత పెద్ద మొత్తంలో సేకరించడానికి కారణం ఏంటి. అన్న సమగ్ర వివరాలు తెలుసుకొని సివిల్ సప్లై చట్టాలకు పని చెప్పినట్లయితే ప్రధానంగా సిరోంచ తాలూకా కేంద్రానికి చెందిన ఒక తెలుగు వ్యాపారి జీవితాంతం ఊసలు లెక్కపెట్టే కేసులు కూడా ఉన్నాయని సమాచారం.

# అజమాయిషీ లేని ఆకాశమే ఎజెండా..!

చల్లపల్లి స్వరూపరాణి ‘మంకెన పువ్వు’ నుంచి ‘అల్లిక’ వరకు మనిషిని ప్రతిష్టించుకోవల్సిన అవసరాన్ని గట్టిగా వినిపిస్తున్నారు. పురుషాహంకారాన్ని, కులాధిపత్యాన్ని ప్రశ్నిస్తూనే దేశీయ ఫాసిజాన్ని కడిగి పారేస్తున్నారు. ఆమె కవిత్వం నిండా కుట్రల ప్రతిబింబాల పరావర్తనాలు చిత్రీకరణ ఉంది. తొలి దళిత స్త్రీవాద కవయిత్రిగా స్వరూపరాణి ప్రయాణం మూడు దశాబ్దాల కాలానికి చేరుకుంది. వాస్తవిక దృష్టితో పాటు కవిత్వంలో కళాత్మకత ఉంటుంది. దళితవాడల, బహుజన జనాల మానసిక సంఘర్షణ, ఉద్యమ స్ఫూర్తి, చైతన్యపు జాడలు, మనువు మాటల పట్ల ధిక్కారం, మత రాజకీయాల పట్ల నిరసన కనిపిస్తాయి. మూడు కవితా సంపుటాల్లోను ఆమె స్వరంలో అచ్చంగా పల్లెటూరి దళిత బహుజన ఆత్మ కనిపిస్తుంది. మనం అనుకునే నాగరిక భాషలో కవిత్వం చెప్పాలనే నియమం ఆమెకి లేదు. మూలాలను గుర్తుచేసే కవిత్వం ఆమెది. గుండెల్ని కదిలించే వాక్యం ఆమెది. గంపెడు చీకట్లను చూపిస్తూనే, వెలుగు దారుల్లో నడిపిస్తుంది. కుల కవచ కుండలాలను నిలదీస్తుంది. అమ్మ చీర కొంగును అక్షరంగా ప్రకటించిన స్వరూప రాణికి వెలుతురు నాటే ధైర్యం ఉంది. ఊపిరి నింపే ఆదిమాగానం స్వరూపారాణి కవిత్వం. నిద్ర లేపే వేకువ పిట్టచప్పుడు ఆమె అక్షరాలకి ఉంది.

21వ శతాబ్దంలో ప్రపంచం వేగంగా కదులుతోంది. సాంకేతికత పరుగులు తీస్తోంది. ప్రపంచం మరీ చిన్నది అయిపోయింది. కానీ, మనుషులు వెనక్కి వెళ్తున్నారు. ఆలోచనల్లో అపసవ్యత ప్రవేశించింది. మరీ ముఖ్యంగా యువతరం ఆలోచనలు కురచవైపోయాయి. నమ్మకాల చుట్టూ తిరుగుతున్నాయి. మతాలను మనసులోకి ఎక్కించుకున్నారు. సనాతనం దారి తప్పింది. పాలకులకు మతం మత్తు మందయింది. అది అంతటా వ్యాపిస్తుంది. జనం చర్చిలో నిండిపోతున్నారు. మసీదుల్లో గుంపులు కడుతున్నారు. గుడి లోపల, బయట తిరుగుతున్నారు. భక్తి తీవ్రస్థాయిలో పెరిగింది. సంస్కారం, మానవత్వం విషయంలో మాత్రం వెనుకడుగే ఉంది. అన్నింటా ఒక నియంత్రణ నడుస్తోంది. సనాతనం కాపలా కాస్తోంది.ఒక చీకటి రుతువు వ్యాపిస్తోంది. తిండి మీద నిఘా, కట్టుకునే బట్ట మీద నిఘా, భక్తి మీద నిఘా, చదువు మీద నిఘా. అంతా రామమయం అంటూనే నిఘా మయంగా ఉంది. ఇలాంటివి అన్నీ స్వరూప రాణి గుండెల్లో అల్లకల్లోలం సృష్టిస్తున్న సమయంలో కవిత్వంగా రూపం మార్చుకున్నాయి. అంబేద్కర్ తాత్వికత, పూలే ఆలోచనలు, బుద్ధుని మార్గం ఆమె కవిత్వానికి నీడలుగా చెప్పవచ్చు. చల్లపల్లి స్వరూపరాణి: స్వరూప రాణి మూడు కవిత్వ సంపుటాలని పరిశీలించి నప్పుడు ఆమె అజమాయిషీ లేని ఆకాశాన్ని కోరుతోంది, కాదుబీ ఆజ్ఞాపిస్తోంది అని స్పష్టంగా చెప్పవచ్చు. ఆమె స్వరంలో చెంచిత వినిపిస్తుంది, ఆమె కవితలో నల్ల చీమల కవాతు కనిపిస్తుంది. ఎవరైనా ఏం కోరుకుంటారు ఏమి ఆశిస్తారు పిడికెడు స్వేచ్ఛ, మనుషుల సమూహంలో ఏకత్వం, మనిషికి మనిషికి మధ్య వంతెనలు లేని కలయిక %% ఆమె కవిత్వం నిండా ఇదే ఎజెండా ఉంది. పునాది నుంచి మాట్లాడుతుంది. దళిత గొంతు కుల సవారి చేసే వాక్యం రాసింది. హృదయంలో ఆత్మాభిమానం, రక్తంలో ధిక్కారనాదం స్వరూపారాణికి పచ్చడితో పెట్టిన విద్య.

ఆమె కవిత్వంలో మూడు కోణాలు ఉన్నాయి. ఆమెది దళిత బహుజన స్త్రీ ముప్పేట ముడితో అల్లిక చేసిన కవిత్వం. సాఫీగా సాగిపోయే వాక్యాలు, శిల్పం మీద పట్టు, సువిశాలపు వాకిలి కోరుకునే విశాలమైన పరిధి, పొడిగింపబడుతున్న పరాధీనతను కత్తిరించే పదును ఆమె సొంతం. మంకెన పూవు కవితా సంపుటిలో ‘ఊళ్లో వాళ్ళందరికీ మా నాన్న లోకువైతే ఆయనకి మా అమ్మ లోకువ’ ఈ ఒక్క వాక్యం ద్వారా రెండు అస్తిత్వవాద ఉద్యమాల్ని చెప్పగలిగింది. తన మూడు కవితా సంపుటాల్లోనూ అమ్మని గొప్పగా ఆవిష్కరించింది. ఆమె కవిత్వంలో అప్పటినుంచి ఇప్పటివరకు సమకాలీన సంఘటనల మీద రాసినవన్నీ కూడా ఆమె వేదనతో పాటూ, తక్షణ స్పందనను, నిరసనను తెలియజేస్తాయి. ప్రపంచంలో ఎక్కడ అన్యాయం జరిగినా ఆమె స్పందించారు. యుద్ధ వ్యతిరేకంగా నినదించారు. స్త్రీల అణచివేతను ప్రశ్నించారు. ఆహార నిషేధం మీద మాట్లాడారు. పసి పిల్లల మీద జరిగే అకృత్యాలు, దళితుల మీద జరిగే దాడులు, మైనారిటీల మీద జరిగే దాడులను నిలదీశారు. బెంగళూరులో ముస్కాన్ అనే యువత మీద జరిగిన దాడికి ‘హిజాబ్ నా మ్యాగ్నాకార్టా’ అంటూ శూలపు ముఖాలను హెచ్చరించారు. ఆదివాసిని బొడ్రాయిగా చిత్రీకరించారు. నేలకి తొలిచూపుల బిడ్డ అంటూ హత్తుకున్నారు. మనిషి రక్తం రుచి మరిగిన దేశభక్తిని గుర్తించమంటున్నారు. అధర్మం నాలుగు పాదాల మీద నిలబడి ఆవులిస్తుంది, నాలుగు కాళ్ల గొడ్డు దేశ పటం మీద అడ్డంగా పొణుకొని ఉంది ఇలాంటి వాక్యాలు ఆమె కవిత్వ శక్తిని నిరూపిస్తాయి. నల్లమల విధ్వంసాన్ని గానం చేస్తున్నారు. జీవం నిండిన నల్ల చలవ పందిరిగా నల్లమలను చెప్పడం ఆమెలోని కళాతత్వం కనిపిస్తుంది. అలాగే జాతర్లలోను, నాన్ననీ, తాతని, అమ్మని, హాస్టల్‌ని, మిత్రురాలని, పుస్తకాన్ని హృదయంలోకి తీసుకున్నారు. దేశ దేశాల నల్ల చీమలు, బొడ్రాయి, మామిడిపళ్ళ రక్తం, వెలి గిన్నె, చందమామను సిబ్బిరేకుతో పోల్చడం, అలగా జెండర్, జ్ఞాపకాల చూరు, బఫెలో నేషనలిజం,చెరువుని సహారా ఎడారిగా చెప్పడం, మాకు నీరంటే హెచ్టుఓ మాత్రమే కాదు, ఒక మహా ఉద్యమం మహద్ చెరువు పోరాటం ఇట్లాంటివన్నీ కవిత్వాభిమానులను ఆకట్టుకుంటాయి.

# మహిళా ఓటు బ్యాంక్ పై కన్ను

**రాజమండ్రి,తెలంగాణ దిశ :**ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మహిళా ఓటు బ్యాంకు ఎప్పటినుంచో కీలకపాత్ర పోషిస్తోంది. గత ఎన్నికల్లో వైసీపీ దీనిపై పెద్ద ఎత్తున ఆధారపడింది. ఆ సమయంలో దాదాపు 40 శాతం ఓట్లు ఆ పార్టీకి వచ్చాయి. అధికారంలోకి రాకపోయినా 11 సీట్లు మాత్రమే గెలుచుకున్నప్పటికీ ఓటు శాతంలో మాత్రం గణనీయమైన స్థాయిని సాధించింది. ఈ ఓటింగ్‌లో మహిళల శాతం 26 పైగానే ఉందని పార్టీవర్గాలు చెప్పాయి. అందువల్ల మహిళలుతమకు పూర్తిగా అండగా ఉన్నారని, వారు నిజంగా “మహిళా పార్టీ” అనిపిం చుకున్నామని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పలు మార్లు ప్రస్తావించారు. కానీ 2024 ఎన్నికల తర్వాత పరిస్థితులు మెల్లగా మారుతున్నాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నా యుడు ఇప్పుడు మహిళల ఓటు బ్యాంకును ఆకర్షించే దిశగా వ్యూ హాత్మకంగా ముందుకు వెళ్తున్నారు. ఎన్నికల ముందు వాగ్దానం చేసిన పథకాలతో పాటు మరికొన్ని కొత్త పథకాలను ఆయన ప్రవేశపెట్టారు. ఇప్పటికే “సూపర్ సిక్స్” కింద ఆర్టీసీ లో మహిళలకు ఉచిత ప్రయాణం, “తల్లికి వందనం” పథకాలను అమలు చేస్తున్నారు. మరో రెండు ముఖ్యమైన పథకాలను మహిళలకు అంకితం చేయబోతున్నారని అధికార వర్గాల సమాచారం. అవి ఎన్టీఆర్ విద్యా లక్ష్మి, ఎన్టీఆర్ కళ్యాణ లక్ష్మి పథకాలు. విద్యాలక్ష్మి పథకం కింద బాలికలు తమ చదువును ఉన్నత స్థాయికి కొనసాగించేందుకు సులభ వడ్డీ రుణాలు పొందే అవకాశం ఉంటుంది. ఒక్కొక్కరికి లక్ష రూపాయల వరకు రుణం బ్యాంకుల ద్వారా అందించనున్నారు. వీటిని సులభమైన ఈఎంఐల రూపంలో తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. మరోవైపు కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా పెళ్లి చేసుకునే యువతులకు కూడా ఒక్కొక్కరికి లక్ష రూపాయల రుణాన్ని అందజేయాలని నిర్ణయించారు.ఈ రెండు పథకాలు కూడా మధ్యతరగతి, పేద కుటుంబాల మహిళలకు ఉపయుక్తంగా మారుతాయని ప్రభుత్వం నమ్ముతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయం ప్రకారం ఈ పథకాలు మహిళా ఓటు బ్యాంకును మరింత బలపరుస్తాయి. వైసీపీ ఇప్పటి వరకు మహిళా ఓటర్లను తమ అంకిత భావంతోనే నిలుపుకుంటామనుకుంది. కానీ కొత్తగా వస్తున్న సంక్షేమ పథకాల వల్ల ఆ వ్యూహం తప్పిపోతుందేమోనన్న ఆందోళన వారికి పెరుగుతోంది.అసలైన పరీక్ష మాత్రం రాబోయే ఎన్నికలలోనే ఉంటుంది. మహిళలకు అందిస్తున్న ఈ సహాయాలు ఏ పార్టీకి లాభం చేకూరుస్తాయో, ఎవరికి నష్టం కలిగిస్తాయో అనేది ఆ సమయానికే తేలుతుంది. కానీ ఇప్పటివరకైతే, మహిళల మద్దతు కోసం రెండు ప్రధాన పార్టీల మధ్య పోటీ మరింత ఉత్కంఠభరితంగా మారినట్టే కనిపిస్తోంది.

# ఫ్రీ మార్కెట్ అభూత కల్పన

## ఇబ్బడిముబ్బడి దిగుబడులతో నష్టాలు
## ఆంక్షలు విధించుకుంటేనే పురోగతి

న్యూఢిల్లీ: ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. యూరియా కొరతతో రైతులు ఎంతగా ఇబ్బందులు పడుతున్నారో చూస్తున్నాం. ఇదంతాదూరదృష్టి లోపంగానే చూడాలి. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్న ప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం లేకున్నా ఇబ్బడి ముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. సస్యవిప్లవానికి నాంది పలికేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు పూనుకోవాల్సిన తరుణమిదేనని వ్యవసాయరంగ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. ప్రజలంతా మళ్లీ ఉపాధి వదులకుని గ్రామాలకు తరలారని, వారిని ఆదరించి వ్యవసాయం వైపు మళ్లించాలని అన్నారు. అలా చేయడం వల్ల వ్యవసాయంరంగం అతిపెద్ద ఉత్పాదక రంగంగా మారగలదని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెంచితే మంచిదని అంటున్నారు. తెలంగాణలో ఇలాంటియూనిట్లు పెట్టేవారిని ప్రోత్సహిం చాలని ప్రభుత్వం నిర్ణయించింది. బహుళజాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణంకాక మరోటి కాదు. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలి. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరాఘాతంగామారింది. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమిా సారం తగ్గుతోంది. ఏ పంట పండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. దీనికి తాజా ఉదాహరణ కంది, మిర్చి పంటలే. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందించాలి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. ఇతర దేశాల నుంచి ఆహార ధాన్యాల దిగుబడి తక్షణం ఆగిపోవాలని అన్నారు.

# అమ్మాయి చదువుకు రామన్ మెగసెసే!





ఎక్కడ పుట్టాం, ఎలాంటి పరిస్థితుల్లో పెరిగాం అన్నదానితో సంబంధం లేకుండా మనల్ని ఉన్నత స్థితిలో నిలిపే ఒకే ఒక్క సోపానం విద్య. అది ఉంటే చాలు మనలో ఎక్కడలేని ఆత్మవిశ్వాసం వస్తుంది, బతుకు మీద భరోసా లభిస్తుంది. ముఖ్యంగా తీవ్ర లింగవివక్షకు గురవుతున్న ఆడపిల్లల జీవితాల్లో ఇది ఎనలేని మార్పును తెస్తుంది. ఈ విషయాన్ని మనసారా నమ్మిన మనిషి దిల్లీకి చెందిన సఫీనా హుస్సేన్. ‘ఎడ్యుకేట్ గర్ల్స్ ఎన్‌జీవో’ను స్థాపించి దాని ద్వారా భారత్‌లోని 20 లక్షల మందికిపైగా ఆడపిల్లలకు విద్యాసేవ చేశారు. అందుకుగాను ప్రఖ్యాత రామన్‌మెగసెసే పురస్కారం లభించిందా సంస్థకు. ఈ సందర్భంలో ఎన్‌జీవోతో పాటు, దాని వెనకున్న వ్యక్తుల గురించి కొన్ని విలువైన విశేషాలు..

ఒక దీపం మరో దీపాన్ని వెలిగించగలదన్న మాట ఎంత నిజమో, ఒక విద్యావంతుడు మరో విద్యావంతుడ్ని తీర్చిదిద్దగలడన్న మాటా అంతే సత్యం. అందుకే తాను శ్రమించి సంపాదించుకున్న చదువును పది మందికీ చేరువ చేసేందుకు పోరాటం చేయాలని నిశ్చయించుకుంది సఫీనా హుస్సేన్. దిల్లీలోని ఒక ఇరుకింట్లో నివసించేదామె కుటుంబం. ప్లస్‌టూ చదువు అయిపోయాక పెండ్లి చేద్దాం అని అనుకున్నారు ఇంట్లో వాళ్లు.

మూడు సంవత్సరాల పాటు ఆమె చదువుకు దూరం అయింది కూడా. కానీ, అదే సమయంలో బంధువు ఒకామె తనను చేరదీసింది. చదువు మీద ఎంతో మక్కువ ఉన్న సఫీనా ఆమె దన్నుతో ఏకంగా లండన్ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్‌లో చోటు దక్కించుకుంది. ప్రఖ్యాత విద్యాసంస్థ నుంచి పట్టా పుచ్చుకోవడంతో కార్పొరేట్ ఉద్యోగాలు వరుస కట్టాయి. కానీ, ఆమె మనసు అక్కడ స్థిమితంగా లేదు. భారత్‌కి తిరిగి వచ్చి తనలాంటి ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్న ఆడపిల్లల చదువుకు అండగా ఉండాలని 2007లో ఎడ్యుకేట్ గర్ల్స్ స్వచ్ఛంద సంస్థను నెలకొల్పింది.

లక్షల మందికి బాసట: ఆడపిల్లల చదువును ప్రోత్సహించేలా స్వచ్ఛంద సంస్థ స్థాపించాలనుకున్నప్పుడు దేశంలోని ఏయే రాష్ట్రాల్లో అత్యధికంగా బడి మానేస్తున్న పిల్లలు ఉన్నారన్న సర్వే చేశారు సఫీనా. దాని ఆధారంగా రాజస్థాన్‌లోని పాలి జిల్లాలో తన అవసరం ఎక్కువగా ఉందని గ్రహించి అక్కడి గ్రామాల్లో పనిచేయడం ప్రారంభించారు. ప్రస్తుతం రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్, బిహార్ రాష్ట్రాల్లోని 30,000 గ్రామాల్లో ఈ సంస్థ సేవలందిస్తున్నది. ప్రతి ఊరు లేదా ప్రాంతంలో ‘టీమ్ బాలిక’ పేరుతో వలంటీర్ల బృందాన్ని ఏర్పాటు చేస్తారు. వాళ్లు ప్రభుత్వం, ఇతర స్థానిక సంస్థలతో కలిసి పనిచేస్తూ ప్రతి ఇంటిలోనూ బడి ఈడు పిల్లల్ని గుర్తించి వాళ్ల ఇండ్లకు వెళ్లి మాట్లాడతారు. కుటుంబ సభ్యుల్లో స్ఫూర్తి నింపి సమస్యల్ని పరిష్కరించే ప్రయత్నం చేసి తిరిగి బడిలో చేరేలా కృషి చేస్తారు. సంస్థకు ఇలాంటి 23 వేల టీమ్‌లు ఉన్నాయి.

ఇప్పటి దాకా 20 లక్షల మందికి పైగా ఆడ పిల్లలు వీళ్ల ద్వారా బడిబాట పట్టారు. మధ్యలో చదువు ఆపేసిన పెద్ద వాళ్లతోనూ పది పరీక్షలు రాయించి, వృత్తి విద్యా కోర్సుల్లో చేర్పించి, చిన్న స్థాయి ఉద్యోగాలు వచ్చేలానూ చూస్తారు. ఇలా దాదాపు 24 లక్షల మందికి సాయం చేసింది ఎడ్యుకేట్ గర్ల్స్. ‘చదువు ఎంతో మంది ఆడపిల్లల జీవితాల్లో అత్యుత్తమ మార్పుల్ని తెచ్చిందనీ, ఇలా తమ ద్వారా తిరిగి పుస్తకం పట్టుకునే వారి సంఖ్య కోటి దాటాలన్నదే లక్ష్యమనీ, తమ కృషికి మెగసెసే పురస్కారం లభించడం చెప్పలేనంత ఆనందాన్నిచ్చిందనీ’ అంటున్నారు సఫీనా.

# ఏళ్లుగా రిపేర్ లేని రోడ్డు!

పూణె: మన భారతదేశంలో కొన్ని ప్రయాణాలు చేసేటప్పుడు గతుకుల రోడ్లు.. డ్యామేజ్ అయినా రహదారులు కనిపిస్తూ ఉంటాయి. అయితే కొత్తగా వేసిన రోడ్డు సైతం కొన్ని రోజుల తర్వాత వెంటనే గుంతలు పడడం లేదా డ్యామేజ్ అవ్వడం జరుగుతుంది. కానీ పూణె లోని ఓ రోడ్డు 48 సంవత్సరాల కిందట వేయగా.. ఇప్పటి వరకు ఆ రోడ్డు చెక్కుచెదరకుండా ఉంది. అంతేకాకుండా 2.5 కిలోమీటర్ల వరకు ఒక్క గుంత కూడా కనిపించదు. అసలు విషయం ఏంటంటే ఈ రోడ్డు నిర్మించే ముందే కాంట్రాక్టర్లు ప్రభుత్వానికి ఒక సవాలు విసిరారు. 10 సంవత్సరాల వరకు ఈరోడ్డుపై ఒక్క గుంతఉన్న కూడా తిరిగి రోడ్డు మొత్తం వేస్తామని అన్నారు.. కానీ48 సంవత్సరాల వరకు ఆ రోడ్డు నాణ్యతతో ఉంది. ఇంతకీ ఆరోడ్డు పూణేలో ఎక్కడ ఉంది? దీనిని నిర్మించింది ఎవరు? ఆ తర్వాత వీరికి జరిగిన నష్టం ఏంటిపూణేలోని జంగ్లీ మహారాజ్ రోడ్..దీనినే ప్రస్తుతం ఏఓరోడ్డు అని పిలుస్తున్నారు. శివాజీ నగర్ నుంచి దక్కన్ జింఖానా వరకు 2.5 కిలోమీటర్ల వరకు 6రోడ్డు కనిపిస్తుంది. దీనిని 1976 జనవరి లో ప్రారంభించారు. 1972లో మహారాష్ట్రలో కరువు, మరదల కార ణంగా పూణేలోని చాలా ప్రాంతాల్లో రోడ్లు ధ్వంసం అయ్యాయి. ఆ సమయంలో కొందరు రాజకీయ నాయకులుమాట్లాడుతూ ముంబైలోని రోడ్లు ఎన్నో వరదలు వచ్చినా కూడా తట్టుకొని ఎందుకు ఉంటు న్నాయి? అన్న ప్రశ్నలు లేవనెత్తారు. దీంతో ముంబైకి చెందిన రెకాండో అనే సంస్థ హార్ట్ మిక్స్ హాట్ ఎతిలీ అనే టెక్నాలజీతో రోడ్లను నిర్మిస్తుందని కొందరు చెప్పారు. ఈ రికనీడో సంస్థను పార్శి సోదరులు నడిపేవారు. ఈ విషయం తెలుసుకున్న పూణేలోని కార్పొరేటర్ శ్రీకాంత్ శిలోరే పట్టుదలతో పార్శ బ్రదర్స్ కు శివాజీ నగర్ రోడ్డు కాంటాక్ట్ గా అప్పగించారు. అయితే వారు కాంటాక్ట్ లో పేర్కొన్న ప్రకారం.. 10 సంవత్సరాల వరకు రోడ్డు నాణ్యత దెబ్బతింటే తిరిగి పూర్తిగా నిర్మిస్తామని సవాల్ విసిరారు. వీరుఈరోడ్డు నిర్మించే సమయంలో నాణ్యతను ఉపయోగించిహాట్ ఎతిలీ టెక్నాలజీని ఉపయోగించారు. భవిష్యత్తులో కేబుల్స్,తుఫాను వంటి నీటి కాలువల కోసం రోడ్డు అంచున ప్రత్యేకంగా డక్టులను ఏర్పాటు చేశారు.ఈ విధంగా వారు వేసిన రోడ్డు 48 సంవత్సరాల వరకు నాణ్యతతో కూడుకొని ఉంది. ఇప్పటివరకు ఈరోడ్డుపై ఎక్కడ గుంత ఏర్పడలేదు. 2010లో స్వల్ప మరమ్మతులు మినహా రోడ్డుకు నిర్వహణ ఖర్చులు ఎక్కడ అవసరం పడలేదు. అయితే దురదృష్టం ఏంటంటే ఈ ప్రాజెక్టు పూర్తి అయిన తర్వాత రికండో కంపెనీకి మళ్లీ కొత్త ప్రాజెక్టు రాలేదు. పార్శ బ్రదర్స్ వయసు ఎక్కువగా కారణంగా వారు మరో ప్రాజెక్టు చేపట్టలేదు అన్న ప్రచారం ఉంది. ఇటీవల వేసిన చాలా రోడ్లు, బ్రిడ్జిలు ఏడాది తిరగకముందే నాణ్యతను దెబ్బతింటున్నాయి. అలాంటి వారికి ఈ ఏఓ రోడ్డు స్ఫూర్తిదాయకమని చెప్పవచ్చు.

# మరో కొత్త ఆర్వోబీ..!

**విజయవాడ,తెలంగాణ దిశ:**ఆంధ్రప్రదేశ్‌లో మౌలిక వసతుల ప్రాజెక్టుల నిర్మాణం వేగం పుంజుకుంది. కేంద్ర ప్రభుత్వం సహకారంతో పలు జాతీయ రహదారుల నిర్మాణాలు, రైల్వే ప్రాజెక్టులు చేపడుతున్నారు. ఈ క్రమంలోనే మరో రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి కేంద్రం నుంచి ఆమోదం లభించింది. విజయవాడ వాంబేకాలనీ వాసుల చిరకాల కోరికను నెరవేరుస్తూ వాంబే కాలనీ- మధురానగర్ మధ్యన రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి రైల్వే శాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో వాంబే కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పలు మౌలిక వసతుల ప్రాజెక్టులకు మోక్షం కలుగుతున్న సంగతి తెలిసిందే. కేంద్ర ప్రభుత్వం సహకారంతో దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న పలు ప్రాజెక్టులలో కదలిక వస్తోంది. ఈ క్రమంలోనే విజయవాడ ఈ కాలనీలో నివసించేపేదలు, కూలీల కల ఎట్టకేలకు నెరవేరనుంది. మధురానగర్ - వాంబేకాలనీ మధ్య లిమిటెడ్ హైట్ సబ్ వే (రైల్వే అండర్ బ్రిడ్జి) నిర్మించేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది. దీంతో త్వరలోనే లిమిటెడ్ హైట్ సబ్ వే నిర్మాణానికి సంబంధించి అడుగులు పడనున్నా యి.అజిత్ సింగ్ నగర్, వాంబేకాలనీలలో నివసించే కూలీలు, నిరుపేదలు పనుల కోసం విజయవాడ నగరంలోకి రావాలంటే అవస్థ లు పడాల్సి వస్తోంది. సుమారు 50 వేల మంది కూలీలు, కార్మికులు విజయవాడలోకి రావాలంటే వాంబేకాలనీ- దేవీనగర్ మధ్య ఉన్న రైల్వేట్రాక్‌నుదాటాల్సి వస్తోంది. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని నిత్యం ఈ రైల్వేట్రాక్ దాటుతూ రాకపోకలు సాగిస్తున్నారు. విజయవాడ- విశాఖ రైల్వేలైన్ దాటి దేవీనగర్, మధురానగర్ మీదుగా నిత్యం ఎంతోమంది రాకపోకలు సాగిస్తున్నారు. ఈ ట్రాక్ సుమారుగా పది అడుగుల ఎత్తు ఉండటంతో మహిళలు, చిన్నారులు చాలా ఇబ్బంది లు పడాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో పలుసార్లు ప్రమాదాలు కూడా జరిగాయి.దీంతో ఈసమస్యను పరిష్కరించాలని, రైల్వే అండర్ బ్రిడ్జిని నిర్మించాలని స్థానిక ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, ఎంపీ కేశినేని చిన్ని ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఎంపీ కేశినేని శివనాథ్ ఈ అంశం మీద రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు లేకూడా రాశారు. ఈ లేఖపై స్పందించిన రైల్వే మంత్రి.. వాంబే కాలనీ- మధురానగర్ మధ్య లిమిటెడ్ హైట్ సబ్ వే నిర్మాణానికి ఆమోదం తెలిపారు. ఈ మేరకు విజయవాడ ఎంపీ కేశినేని చిన్నికి లేఖ ద్వారా సమాచారం అందించారు.లిమిటెడ్ హైట్ సబ్ వే ( రైల్వే అండర్ బ్రిడ్జి) నిర్మాణానికి సంబంధించిన డిజైన్, డ్రాయింగ్ పనులు ప్రారంభించామని.. లేఖలో వివరించారుఈ నిర్మాణం పూర్తి అయితే అజిత్ సింగ్ నగర్ ఫ్లైఓవర్ మీద భారం తగ్గుతుంది. అలాగే వేలాది మందికి ప్రయోజనం చేకూరనుంది. మరోవైపు చిరకాల స్వప్నమైన రైల్వే అండర్ బ్రిడ్జి పనులకు కేంద్రం నుంచి గ్రీన్ సిగ్నల్ రావడంతో వాంబే కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.

# బార్ల వైపు చూడని జనం..!



**గుంటూరు,,తెలంగాణ దిశ :** ఆంధ్రప్రదేశ్ లో కొత్త బార్ల పాలసీకి స్పందన కొరవడింది. ఆశించిన రీతిలో దరఖాస్తులు అందకపోవడంతో ఎక్సైజ్ శాఖ అధికా రులు ఆందోళన చెందుతున్నారు. లైసెన్సు ఫీజు భారీగా తగ్గించినప్పటికీ దరఖాస్తుదారులు ముందుకు రాకపోవడానికి కారణాలపై ఎక్సైజ్ అధికారులు ఆరా తీస్తున్నారు. నిజానికి ఏపీలో బార్ల లైసెన్స్ ల కోసం ఎప్పుడూ ఎగబడతారు. బార్లకు సమయం కూడా ప్రభుత్వం పెంచడంతో గిరాకీ పెరిగే అవకాశముంది. అత్యధిక లాభాలను ఆర్జించే అవకాశాలున్నాయి. అయినా సరే ఎందుకో గాని ఈసారి బార్ల లైసెన్సుల కోసం దరఖాస్తులు అతి తక్కువ రావడంతో దీనిపై ఎక్సైజ్ అధికారులు కింది స్థాయి అధికారులతో మాట్లాడుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 840బార్లకు ఎక్సైజ్ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈరోజుతో దరఖాస్తు గడువు ముగియనుంది. అయితే ఇప్పటి వరకూ వచ్చిన దరఖాస్తులు కేవలం తొంభయి మాత్రమేనని ఎక్సైజ్ అధికారులు చెబుతున్నారు. ఇంత తక్కువ దరఖాస్తులు వస్తే లాటరీ వేయడం కూడా కష్టమేనని ఎక్సైజ్ శాఖ అధికా రులు భావిస్తున్నారు. మద్యం వ్యాపారులు ఎక్కువ మంది ఉత్సాహం చూపడానికి గల కారణాలను అన్వేషించడంలో ఎక్సైజ్ శాఖ అధికారులు ఉన్నారు. నిజంగా ఇది ఆశ్చర్యానికి గురి చేస్తుందంటున్నారు. దీనికి ప్రధాన కారణం అధికార పార్టీ ఎమ్మెల్యేల వత్తిడి కూడా కొంత ఉందన్న ఆరోపణలు వస్తున్నాయి. అదే సమయంలో ఎనిమిది జిల్లాల్లో ఒక్క దరఖాస్తు కూడా రాకపోవడంతో ఎక్సైజ్ శాఖ అధికారులు ఆందోళనలో ఉన్నారు. అనంతపురం, కోనసీమ, అనకాపల్లి, తూర్పు గోదావరి, నెల్లూరు, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో ఒక్క దరఖాస్తు కూడా రాలేదు. గుంటూరు, ప్రకాశం,విజయవాడ వంటి ప్రాంతాల్లోనూ తక్కువ దరఖాస్తులు వచ్చాయంటున్నారు. అయితే బెల్ట్ షాపులు పెరిగిపోవడంతో పాటు వైన్ షాపులనే మినీ బార్లుగా మలచి వ్యాపారాలను నిర్వహిస్తుండటంతో తాము బార్లకు లైసెన్సు ఫీజు చెల్లించి అనుమతులు పొందినా గిరాకీ రావడం కష్టమేనని భావించి వెనక్కు తగ్గి ఉంటారని అనుమానిస్తున్నారు. మరొకవైపు వ్యాపారులు సిండికేట్ అయ్యారన్న సందేహాలు కూడా ఉన్నాయి.ఎక్సైజ్ శాఖ తీసుకువచ్చిన కొత్త విధానం తమకు అనుకూలంగా లేదనీ.. దానివల్ల తమకు గిట్టుబాటు కాదని వ్యాపారులు ఆసక్తి చూపించడం లేదనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రతీ బార్‌కు కనీసం 4దరఖాస్తులు వస్తేనే లాటరీ తీస్తామనే రూల్ పెట్టడం తో.. అదనపు ఏఆర్ఈటీ 15 శాతాన్ని తొలగించకపోవడం కూడా వ్యాపారులు లైసెన్స్‌లకు అప్లై చేసుకోకపోవడానికి ఒక కారణంగా భావిస్తున్నారు. మరోవైపు.. ఇప్పటికే ఏపీలో మద్యం దుకాణాలకు అనుబంధంగా పర్మిట్ రూమ్‌లను ఏర్పాటు చేసుకునేం దుకు ఇటీవలె ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. అంతేకాకుండా రూ.99కిదొరికే క్వార్టర్ మద్యాన్ని బార్‌లలో అమ్మడానికి వీలులేదనే నిబంధన కూడా తీసుకువచ్చింది.ఎన్టీఆర్ జిల్లాలో130 బార్‌లు ఉండగా.. కేవలం 10 బార్‌లకే దరఖాస్తులు వచ్చాయి. గుం టూరు జిల్లాలో 110కి గానూ బార్‌లకు మాత్రమే 4 లేదా అంతకంటే ఎక్కువ దరఖాస్తులు వచ్చాయి. కర్నూలు జిల్లాలో 2బార్‌లకు 6 బార్లకు మాత్రమే 4 లేదా అంతకుమించి అప్లికేషన్లు వచ్చాయి.మొత్తం 3,332 మంది రూ.10వేలు ప్రాసెసి ంగ్‌ఫీజు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకున్నారనీ..వారంతా అప్లికేషన్ చేసుకు న్నారని ఎక్సైజ్ శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ నెల 30వ తేదీన ఉదయం 8 గంటల నుంచి లాటరీ తీసే ప్రక్రియ మొదలు అవుతుందని ఎక్సైజ్ శాఖ కమిషనర్ నిషాంత్ కుమార్ వెల్లడించారు.

# ఏఐతో ఉద్యోగాల తొలగింపు..

## సీనియర్లను పక్కనపెట్టి జూనియర్లతో పని.. వైరల్ అవుతున్న రెడిట్ పోస్ట్!



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వల్ల ఉద్యోగాలు పోతాయనే భయాలు నిజమవుతున్నాయి. ఖర్చులు తగ్గించుకునేందుకు, లాభాలు పెంచుకునేందుకు కంపెనీలు ఏఐని వేగంగా అందిపుచ్చుకుంటున్నాయి.ఈ క్రమంలో ఉద్యోగుల తొలగింపు పర్వం ఇప్పటికే మొదలైందని చాటిచెబుతున్న ఓ రెడిట్ పోస్ట్ ఇప్పుడు ఇంటర్నెట్‌లో ప్రకంపనలు సృష్టిస్తోంది. 'ఇండియన్ వర్క్‌ప్లేస్' అనే రెడిట్ గ్రూపులో "ఏఐరీప్లేస్‌మెంట్ ఈజ్ రియల్" (ఏఐతో తొలగింపు నిజం) అనే పేరుతో ఓయూజర్ పెట్టిన పోస్ట్ వైరల్ అయింది. తన కంపెనీలో సీనియర్,మధ్యస్థాయి ఉద్యోగులను తొలగించి,వారి స్థానంలో కేవలంఅనుభవం లేని అసోసియేట్లు, ఇంటర్న్‌లను మాత్రమే ని యమించుకోవాలని తమ సీఈఓ భావిస్తున్నారని ఆ యూజర్ పేర్కొన్నారు. ఇందుకోసం ఏకంగా 15 నుంచి 20 ఏఐ టూల్స్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. కంపెనీ అభివృద్ధి చేసిన ఏఐ టూల్‌ను వాడటం లేదనే కారణంతో, అవార్డులు గెలుచుకున్న ఓ టాప్ పెర్ఫార్మర్‌పై సీఈఓ దాదాపు రెండు గంటల పాటు ఒత్తిడి చేశారని ఆ పోస్టులో వెల్లడించారు. ఇప్పటికే కంపెనీలోని చాలా మందిటీమ్ లీడ్స్,ఆర్కిటెక్టులను తొలగించారని, ఇక అంతా ముగి సిపోయింది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పోస్ట్ వైరల్ కావడంతో, నెటిజన్లు భిన్నరకాలుగా స్పందిస్తున్నారు. ఏఐ మోజులో పడి కంపెనీలు ఉద్యోగులను తొలగించడం సరైన పద్ధతి కాదని, ఇది భవిష్యత్తులో తిప్పికొడుతుందని పలువురు హెచ్చరిస్తున్నారు. "ఏఐ రాసిన కోడ్‌ను అర్థం చేసుకోవడానికి, దాన్ని సరిచేయడానికి మళ్లీ నిపుణులైన టెకీలు అవసరమవుతారు" అని ఒకరు కామెంట్ చేయ గా, "కొన్నేళ్ల తర్వాత జూనియర్లు, ఏఐ కలిసి సృష్టించిన అయోమ యాన్నిసరిచేయడానికి మళ్లీ సీనియర్లనే నియమించుకోవాల్సి వస్తుం ది" అని మరొకరు అభిప్రాయపడ్డారు. మంచి డ్రైవర్ లేకపోతే రేసు కారుతో పరుగుపందెం గెలవలేమని, అలాగే నిపుణుడైన డెవలపర్ లేకుండా ఏఐతో గొప్ప ఉత్పత్తులను సృష్టించడం అసాధ్యమని ఇంకొందరు పేర్కొన్నారు.కాగా, గత వారం అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ కూడా ప్రస్తుత ఏఐ క్రేజ్‌ను ఒక 'పారిశ్రామిక బబుల్' (పారిశ్రామిక బుడగ)గా అభివర్ణించడం గమనార్హం.

# మార్కెట్‌కు హెచ్-1బీ సెగ!

## ఐటీ, స్థిరాస్తి రంగాల్లో అమ్మకాల ఒత్తిడి!




ఈ వారం దేశీయ స్టాక్ మార్కెట్లను హెచ్-1బీ వీసాల ఫీజు పెంపు నిర్ణయం గట్టిగానే ప్రభావితం చేయవచ్చనిపిస్తున్నది. ముఖ్యంగా భారతీయ ఐటీ రంగ సంస్థల షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కోవచ్చని మెజారిటీ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. దీంతో లాభాల స్వీకరణకు ఆస్కారం ఉందనే చెప్పవచ్చు. నిజానికి సూచీల అప్‌ట్రెండ్‌కు గతవారం చివరి రోజునే బ్రేకులుపడ్డాయి. మదుపరులు అమ్మకాలకే పెద్దపీట వేశారు. అయినప్పటికీ అంతకు ముందు వారం ముగింపుతో చూస్తే గత వారంలోనూ సూచీలు పుంజుకున్నాయి. ఈ క్రమంలోనే బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 721.53 పాయింట్లు పెరిగి 82,626.23 వద్ద ముగిసి ంది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ సైతం 213.05 పాయింట్లు కోలుకుని 25,327.05 దగ్గర నిలిచింది. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వీసాల నిర్ణయంతో ఈ వారం మార్కెట్లపై సెల్లింగ్ ప్రెషర్ ఉండవచ్చున్న అంచనాలైతే వినిపిస్తున్నాయి. ఇక ఎప్పట్లాగే గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, విదేశీ మదుపరుల పెట్టుబడులు, ముడి చమురు ధరలు, అంతర్జా తీయ పరిణామాలు ముఖ్యమే. కాగా, అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 25,000 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 24,800 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఈ వారం నిఫ్టీ 25,600-25,800 స్థాయికి వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు.

# అందరూ మిత్రులే...

**విజయవాడ,తెలంగాణ దిశ :** ఏ రాష్ట్రంలోనైనా ప్రాంతీయ పార్టీలు ప్రత్యర్థులుగా ఉంటూ కేంద్రంలో ఉన్న ప్రభుత్వాన్ని ఒకరు మద్దతిస్తే, మరొకరు వ్యతిరే కిస్తారు. కానీ ఏపీ రాజకీయాల తీరు వేరు. 2014 లో రాష్ట్ర విభజన జరిగిన నాటి నుంచి ఇక్కడ ప్రధాన ప్రాంతీయ పార్టీలైన తెలుగుదేశం, వైసీపీలు కేంద్రంలో ఉండే బీజేపీ వైపు నిలుస్తున్నాయి. 2014 ఎన్నికల్లో టీడీపీనేరుగా బీజేపీతో పొత్తు పెట్టుకుని రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది.అనేక సందర్భాల్లో మద్దతుగా నిలిచింది. ఇక నాడు ప్రారం భమయిన దోస్తీనేటి వరకూ కొనసాగుతూనే ఉంది. 2014లో కేంద్రం లో, రాష్ట్రంలో ప్రభుత్వాలను ఏర్పాటు చేసిన టీడీపీ, బీజేపీలు తర్వాత విభేదాలతో విడిపోయాయి. ఎన్డీఏ నుంచి టీడీపీ బయటకు వచ్చేసింది. 2019ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి రావడంతో నాడు బీజేపీని వ్యతిరేకి ంచిన చంద్రబాబు దాదాపు ఐదేళ్లు ఢిల్లీకి వెళ్లలేదు. 2019 ఎన్నికల ఫలితాల తర్వాత బీజేపీ పట్ల టీడీపీ సాఫ్ట్ కార్నర్ గావ్యవరిస్తూ వచ్చింది. అంతేకాదు టీడీపీకి చెందిన రాజ్యసభ సభ్యులు నలుగురు బీజేపీలోకి వెళ్లిపోయారు. ఇక అప్పటి నుంచి నాడు అధికారంలో ఉన్న వైసీపీ, ప్రతిపక్షంలో ఉన్న టీడీపీ కూడా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి మద్దతిస్తూ వస్తుంది. 2018 లో జరిగిన ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకున్న టీడీపీ చివరకు 2019 లో ఫలితాల తర్వాత మాత్రం తిరిగి బీజేపీకి దగ్గరయ్యే ప్రయత్నం చేసింది.

# బొండాకు ఫ్రస్టేషన్ ఎందుకు

**విజయవాడ,తెలంగాణ దిశ :**టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు జనసేన అంటే పడటం లేదా ఆయన అసెంబ్లీ సమావేశాల్లో జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ను ఇరుకున పెట్టే ప్రయత్నం చేయడాన్ని అనేక కోణాల్లో విశ్లేషణలు వెలువడుతున్నాయి. బొండా ఉమామహేశ్వరరావు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం నుంచి రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే ఆయన ఈసారి మంత్రి పదవిని ఆశించారు. కానీ జనసేనతో పాటు టీడీపీలో ఉన్న కాపు సామాజికవర్గం నేతలకు ఎక్కువ మంత్రి పదవులు ఇవ్వాల్సి రావడంతో బొండా ఉమామహేశ్వరరావుకు తాను ఆశించినట్లు మంత్రి పదవి దక్కలేదు. భవిష్యత్ లోనూ దక్కుతుందన్న గ్యారంటీ మాత్రం కనిపించడం లేదు సామాజికవర్గం.. జిల్లా కోటాలో... ఎందుకంటే బొండా ఉమామహేశ్వరరావు కాపు సామాజికవర్గం కావడంతో పాటు కృష్ణా జిల్లా కావడంతో జిల్లా కోటాలో, సామాజికవర్గం కోటాలో ఆయనకు మంత్రి పదవి దక్కే అవకాశాలు భవిష్యత్ లో లేవన్నది అంచనా. ఎందుకంటే పొంగూరు నారాయణకు ఖచ్చితంగా కేబినెట్ లో కీలకంగా ఉంటారు. అదే సమయంలో కృష్ణా జిల్లా నుంచి ఇతర సామాజికవర్గానికి చెందిన నేతలకు మాత్రమే మంత్రి పదవి ఇవ్వాల్సి ఉంటుంది. అయితే జనసేన వల్లనే తనకు మంత్రి పదవి దక్కలేదన్న అక్కసు ఆయనలో స్పష్టంగా కనిపిస్తుంది. టీడీపీలో ఒక సంప్రదాయం ఉంది. ఏ సామాజికవర్గం వారిని ఆ సామాజికవర్గం వారి చేతనే విమర్శలు చేయిస్తారు. అలాడే టీడీపీ అధినాయకత్వం ఆదేశాల మేరకు అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడారా లేక ఆయన సొంతంగా తీసుకున్న నిర్ణయమా అన్నది తేలాల్సి ఉంది. కాలుష్య నియంత్రణ మండలి విభాగానని కూడా చూస్తున్న పవన్ కల్యాణ్ ను నేరుగా విమర్శించకపోయినా ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రిత్వ శాఖపై విమర్శలు చేయడంతో జనసైనికులు మండిపడుతున్నారు. గతంలో అంటే 2019 లో కాపు సామాజికవర్గం టీడీపీ నేతగా బొండా ఉమామహేశ్వరరావు పవన్ కల్యాణ్ పై చేసిన విమర్శలను ఈ సందర్భంగా జనసైనికులు గుర్తు చేస్తున్నారు. అయితే దీనిపై పవన్ కల్యాణ్ కూడా ఒకింత సీరియస్ గానే ఉన్నట్లు కనపడుతుంది. ఈ విషయంలో ఆయన పర్యావరణ శాఖ అధికారుల నుంచి పూర్తి వివరాలను ఇప్పటికే తీసుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు దీనిపై ఒక రిపోర్టు ఇవ్వడానికి ఆయన సిద్ధమవుతున్నట్లు కనపడుతున్నారని అంటున్నారు. . బొండా ఉమామహేశ్వరరావు తన నియోజకవర్గం పరిధిలో ఒక కంపెనీపై కాలుష్య నియంత్రణ మండలికి ఫిర్యాదు చేయడమే కాకుండా, న్యాయస్థానాన్ని కూడా ఆశ్రయించారని చెబుతున్నారు. కాలుష్యం వెదజల్లుతున్న ఆ పరిశ్రమపై చర్యలు తీసుకోవాలని కాలుష్య నియంత్రణ మండలిని బొండా ఉమామహేశ్వరరావు కోరారంటున్నారు. వెంటనే అధికారులు ఆ కంపెనీకి నోటీసులు ఇవ్వడమే కాకుండా చర్యలకు కూడా సిద్ధమవుతున్న సమయంలో తిరిగి ఫిర్యాదు చేసిన బొండా ఉమామహేశ్వరరావు చర్యలు తీసుకోవద్దని కోరినట్లు పవన్ కల్యాణ్ కు ఇచ్చిన నివేదికలో అధికారులు తెలిపినట్లు సమాచారం. అంటే ఇక్కడ ఏదో జరిగిందని పవన్ కల్యాణ్ కూడా అనుమానిస్తూ దీనిపై చంద్రబాబు వద్ద పంచాయతీ పెట్టాలని నిర్ణయించుకున్నారని సమాచారం. అయితే టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తాను లేవనెత్తిన ప్రశ్నలకు వెంటనే రియాక్ట్ అయ్యారని, వేగంగా స్పందించారని ట్వీట్ చేయడం చూస్తుంటే .. నాయకత్వం తలంటినట్లే కనిపిస్తుంది.

# ఫిరాయింపు ఎమ్మెల్యేలకు కష్టాలు

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణలో ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలకు సుప్రీం కోర్టు విధించిన గడువు సమీపిస్తోంది. దీంతో స్పీకర్ గడ్డం పసాద్‌కుమార్ వేగంగా ప్రక్రియ చేపడుతున్నారు. తాజా చర్యలు అనూహ్యమైన మలుపును తీసుకొచ్చాయి. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి మారిన ఎమ్మెల్యేలపై డిఫెక్షన్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసిన మూడు నెలల్లోపు నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో స్పీకర్ జారీ చేసిన అదనపు నోటీసులు విచారణ ప్రక్రియను వేగవంతం చేయడం రాజకీయ వర్గాల్లో చర్చలకు దారితీశాయి.2024లో బీఆర్ఎస్‌లోని పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరడంతో ఫిరాయింపు వివాదం మొదలైంది. ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి (బంస్వాడ), కల్యాయాదయ్య (చేవెల్ల), ఎం. సంజయ్ కుమార్ (జగిత్యాల), బండ్ల కృష్ణమోహన్ రెడ్డి (గద్వాల), గుడెం మహిపాల్ రెడ్డి (పటాన్‌చెరు), టి. ప్రకాశ్ గౌడ్ (రాజేంద్రనగర్), అరికేపుడి గాంధీ (సేరిలింగంపల్లి), దానం నాగేందర్ (ఖైరతాబాద్), కడియం శ్రీహరి (స్టేషన్ ఘన్‌పూర్), తెల్లం వెంకట రావు (భద్రాచలం) బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచినా పార్టీ మారారు. బీఆర్ఎస్ నేతలు ఈ మార్పును ఫిరాయింపుగా భావించి చర్యలు తీసుకోవాలని స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. స్పీకర్ ఎటూ తేల్చకపోవడంతో గులాబీ నేతలు హైకోర్టు తర్వాత సుప్రీం కోర్టుకు వెళ్లారు. సుప్రీంకోర్టు జూలై 31, 2025 నాటి తీర్పులో స్పీకర్‌కు మూడు నెలల్లోపు నిర్ణయం తీసుకోవాలని ఆదేశించడంతో ప్రక్రియ వేగపడింది. ఫిబ్రవరి 2025లో మొదటి నోటీసులు జారీ అయినప్పటికీ, ఎమ్మెల్యేలు తమకు బీఆర్ఎస్‌లోనే ఉన్నామని, పార్టీ మారలేదని సమాధానాలు ఇచ్చారు. ఈ సమాధానాలు బీఆర్ఎస్ నేతలకు పంపబడిన తర్వాత, ఆ పార్టీ తరఫున జగదీశ్ రెడ్డి, కేపీ వివేకానంద, చింతా ప్రభాకర్ వంటి నేతలు రీజాయిండర్లు సమర్పించారు.ఆగస్టు 2025 చివరిలో స్పీకర్ అదనపు నోటీసులు జారీ చేసి, మరిన్ని ఆధారాలు సమర్పించమని ఆరుగురు ఎమ్మెల్యేలు సంజయ్, పోచారం, కలెయాదయ్య, తెల్లం వెంకట రావు, కృష్ణమోహన్ రెడ్డి, మహిపాల్ రెడ్డిని ఆదేశించారు. ఈ నోటీసులు డిఫెక్షన్ చట్టం (10వ షెడ్యూల్) ప్రకారం విచారణను లోతుగా చేయడానికి ఉద్దేశించబడ్డాయి. స్పీకర్ అడ్వకేట్ జనరల్, సీనియర్ న్యాయవేత్తల సలహాలతో ఈ చర్య తీసుకున్నారు, ఎందుకంటే మొదటి సమాధానాలు బీఆర్ఎస్ ఫిర్యాదులకు సంతృప్తి చెయ్యలేదు. ఈ అనూహ్య చర్య రెండు కారణాల వల్ల ఆసక్తికరంగా మారింది. ఒకటి, ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్న ఫొటోలు, విజ్ఞప్తులు వంటి ఆధారాలు.

# గంటకు 12 నిమిషాలు మాత్రమే యాడ్స్



**టీవీ ప్రసార సంస్థలకు ట్రాయ్ ఆదేశాలు జారీ**
**ఆదాయం తగ్గి మనుగడ కష్టమవుతుందని**
**టీవీ చానళ్ల యాజమాన్యాల ఆందోళన**

చెన్నై, : టెలివిజన్ ప్రసారాల కంటెంట్‌ని నియంత్రించే ప్రయత్నంలో భాగంగా టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా(ట్రాయ్) టెలివిజన్ ప్రసార సంస్థలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. గంటకు 12 నిమిషాలకు మించి వ్యాపార ప్రకటనలను ప్రసారం చేయరాదన్న నిబంధనకు తప్పనిసరిగా కట్టుబడి ఉండాలని ట్రాయ్ ఆదేశించింది. ఈ వ్యవహారం కోర్టులో పెండింగ్‌లో ఉన్నప్పటికీ పరిమితి నిబంధనను అమలు చేయాల్సిందేనని స్పష్టం చేసింది. ఈ నిబంధన ఇప్పటికీ అమల్లో ఉందని, దీన్ని ప్రసార సంస్థలు పాటించక తప్పదని ట్రాయ్ అధికారి ఒకరు తెలిపారు. టీవీ ప్రసార సంస్థలపై కఠిన చర్యలు వద్దని మాత్రమే ఢిల్లీ హైకోర్టు ఆదేశించి స్టే ఇచ్చిందే తప్ప గంటకు 12 నిమిషాల వ్యాపార ప్రకటనల పరిమితిపై ఎటువంటి స్టే ఇవ్వలేదని ఆ అధికారి చెప్పారు. ట్రాయ్ నిబంధనల ప్రకారం కూడా గంటకు 10 నిమిషాల వాణిజ్య ప్రకటనలు, మరో 2 నిమి షాలు సొంత చానెల్ ప్రచారానికి సంస్థలు సమయం కేటాయించాల్సి ఉంటుంది. ట్రాయ్ కొత్త నిబంధనలు టెలివిజన్ ప్రసార మీడియాకు చెందిన ఆదాయంపై తీవ్ర ప్రభావం చూపుతుందని కేంద్ర సమాచార, ప్రసార శాఖ గణాంకాలు సూచిస్తున్నాయి. చందాలు, వాణిజ్య ప్రకటనల ఆదాయం పైనే కంపెనీలు మనుగడ సాగిస్తున్నాయి. ఇలాంటి సమయలో వాణిజ్య ప్రకటనల సమయాన్ని తగ్గించడం వల్ల ఆదాయం మరింత పడిపోతుందని సీనియర్ బ్రాడ్‌కాస్టింగ్ ఎగ్జిక్యూటివ్ ఒకరు ఆందోళన వ్యక్తం చేశారు.

# 25 ఎకరాలు కేటాయించేందుకు ప్రభుత్వం అనుమతి


**తిరుమల,తెలంగాణ దిశ :** కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామివారి వైభవాన్ని ఈశాన్య భారతదేశంలో మరింత విస్తరించే దిశగా కీలక ముందడుగు పడింది. గువాహటి నగరంలో శ్రీ వేంకటేశ్వర స్వామి దివ్యక్షేత్రం నిర్మాణం సాకారం కానుంది. అసోంలో అద్భుత దేవాలయ నిర్మాణానికి అక్కడి ప్రభుత్వం సహకారం అందించనుంది. ఆలయ నిర్మాణానికి తొలుత నిర్ణయించిన 10.8 ఎకరాల భూమికి బదులుగా 25 ఎకరాల భూమిని కేటాయించేందుకు అస్సాం ప్రభుత్వం నిర్ణయించింది. అస్సాం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య జరిగిన సంప్రదింపుల అనంతరం ఈ కీలక నిర్ణయం వెలువడిం ది. గువాహటి సమీపంలోని కామ్రూప్ మెట్రోపాలిటన్ జిల్లాలో 10.8 ఎకరాల భూమిని కేటాయించేందుకు అస్సాం ప్రభుత్వం గతంలోనే అంగీకారం తెలిపింది. అయితే డిసెంబర్ 7న అస్సాం ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి కేకే ద్వివేది టీటీడీ ఛైర్మన్‌కు లేఖ రాస్తూ గువాహటిలోని గర్భుక్ ప్రాంతంలో ఇప్పటికే ఉన్న శ్రీవారి ఆలయం మరియు సాంస్కృతిక సముదాయం నిర్వాహకుల సూచనలను చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. కామ్రూప్ మెట్రోపాలిటన్ జిల్లాలో టీటీడీ శ్రీ వేంకటేశ్వర ఆలయం నిర్మిస్తే, అక్కడ ఉన్న ఆలయ ప్రయోజనాలకు భంగం కలగవచ్చని వారు అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో శ్రీ వేంకటేశ్వర ఆలయాన్ని అస్సాంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న సిల్చార్ లేదా డిబ్రూగఢ్ నగరాల్లో ఏర్పాటు చేయాలని అస్సాం సీఎం అదనపు ప్రధాన కార్యదర్శి సూచించారు. ఈ విషయా న్ని టీటీడీ చైర్మన్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన ఈనెల 18న అస్సాం ముఖ్యమంత్రి డాక్టర్ హిమంత బిశ్వ శర్మకు లేఖ రాశారు. దేశంలోని ప్రతి రాష్ట్రం మరియు కేంద్రపాలిత ప్రాంతంలో కనీసం ఒక శ్రీ వేంకటేశ్వర ఆలయాన్ని స్థాపించడం ద్వారా హిందూ సనాతన ధర్మం, శ్రీ వేంకటేశ్వర స్వామి వారి మహిమను విస్తరించాలన్నది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు టీటీడీ నిబద్ధతగా ఆ లేఖలో పేర్కొన్నారు. ఆంధప్రదేశ్ కొత్త రాజధాని అమరావతిలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 25 ఎకరాల భూమిని కేటాయించిన విషయాన్ని అస్సాం ముఖ్యమంత్రికి గుర్తు చేస్తూ, సిల్చార్ లేదా డిబ్రూగఢ్ బదులుగా అస్సాం రాజధాని గువాహటిలోనే టీటీడీకి 25 ఎకరాల భూమి కేటాయించాలని సీఎం చంద్రబాబు కోరారు. ఈశాన్య భారతదేశానికి గువాహటి ప్రధాన కేంద్రంగా ఉన్నందున, భక్తుల సౌకర్యాలు, నిత్య అన్నదానం వంటి ధార్మిక కార్యక్రమాలతో కూడిన దివ్యక్షేత్రాన్ని ఏర్పాటు చేయడానికి సుమారు 25 ఎకరాల భూమిని కేటాయించాలని సిఫార్సు చేశారు. అలాగే ప్రతిపాదిత స్థలంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు అస్సాం ప్రభుత్వం ఆర్థిక సహకారం కూడా అందించాలని ఏపీ సీఎం తన లేఖలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చేసిన సూచనలకు సానుకూలంగా స్పందించిన అస్సాం ముఖ్యమంత్రి గువాహటిలోనే టీటీడీకి 25 ఎకరాల భూమిని కేటాయించేందుకు సూత్రప్రాయంగా ఆమోదం తెలిపారు. ఆర్థిక సహాయాన్ని కూడా అందించేందుకు అంగీకరిం చారు. ఈ అంశాన్ని సౌహార్దపూర్వకంగా పరిష్కరించినందుకు ఆంధ్ర ప్రదేశ్ , అస్సాం రాష్ట్రాల ముఖ్యమంత్రులకు టీటీడీ చైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు. భూమి కేటాయింపునకు సంబంధించిన విధివిధానాలను పూర్తి చేసి, ఈశాన్య భారతదేశంలో తొలి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభించేందుకు అస్సాం ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటామని తెలియజేశారు.

## 45 రోజులుగా రోడ్డు వేసి మరీ అక్రమంగా ఇసుక తవ్వకాలు..!

**మెదక్,తెలంగాణ దిశ :** మెదక్ మండలం సంగాయిగూడ తండా హల్దీ వాగులో అధికార పార్టీ నాయకులు రోడ్డు వేసి మరీ 45 రోజులుగా అక్రమంగా యధేచ్ఛగా ఇసుక తవ్వకాలు చేపడుతున్నా రు. హల్దీ వాగు నుంచి ఇసుక తవ్వకాలు చేపడుతూ జహీరాబాద్, బీదర్,హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. ఈ క్రమంలో వాగులో క్వారీ ఏర్పాటు చేసుకున్న ప్రాంతాన్ని మాజీ డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎం పద్మా దేవేందర్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పరిశీలించారు. వారి వెంట ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, నాయకులు కంఠరెడ్డి తిరుపతి రెడ్డి, మెదక్ మండల పార్టీ అధ్యక్షుడు ఎం అంజ గౌడ్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సమాజం బాగుపడాలని





సమాజం పట్ల కొంతమంది ఎంతో బాధ్యతగా ఉంటారు. తమిళనాడు తిరుచ్చికి చెందిన విజయ్ కుమార్ అలాంటివారే. చనిపోయిన వారికి గౌరవం, జీవించి వున్న వారికి జ్ఞానం, సంస్కృతిని కాపాడడం ఆయన దినచర్యల్లో భాగం. ఒకే వ్యక్తి ఇన్ని రకాల పనులు చేయడం చూస్తే ఆశ్చర్యమేస్తుంది. కానీ విజయ్ కుమార్ దాన్ని సాధ్యం చేసి చూపిస్తున్నారు. ఆయన అడుగుజాడల్లో భార్య, కూతురు కూడా కలిసి నడవడం చూసి ఎంతోమంది స్ఫూర్తిని పొందుతున్నారు.

విజయ్ కుమార్‌కి 50 ఏళ్లు. ఆయన తన 25 ఏళ్ల నుండే పుస్తకాలు సేకరించడం, గ్రంథాలయం నిర్వహించడం విధిగా చేస్తున్నారు. పుస్తకాలు చదువుకోవాలనుకున్న వారికి ఉచితంగా వాటిని పంపిణీ చేస్తారు. గ్రంథాలయానికి వచ్చి చదువుకునే వారి దగ్గర నుండి కూడా ఏవిధమైన రుసుము వసూలు చేయరు.

పుత్తూరులో ఈయన నిర్వహించే గ్రంథాలయంలో 25 వేల పుస్తకాలు ఉన్నాయి. పుస్తకాలని విజయ్ కుమార్ ఎంతలా ప్రేమిస్తారో ఆయన మాటలను బట్టే అర్థమవుతుంది. 'పుస్తకాలు లేని ఇల్లు కిటికీలు లేని గోడ వంటిది. తెరిచిన గ్రంథాలయాలు జైళ్ల గోడలను మూసి వుంచుతాయి. మంచి పుస్తకాలు చదవడం జ్ఞానాన్ని మెరుగుపరుచుకోవడంతో సమానం' వంటి మాటలు తరచూ విజయ్ కుమార్ అంటుంటారు. పుస్తక జ్ఞానాన్ని ప్రజలకు ఇంతలా చేరువ చేస్తున్న అతని కృషికి ప్రశంసలు, అవార్డులు కూడా దక్కాయి.

సాధారణంగా చనిపోయిన వారి ఇంటికి వెళ్లినా, శ్మశానం వరకు వెంట నడిచినా చాలా ఇళ్లల్లో గొడవ చేస్తారు. విజయ్ కుమార్ ఇంట్లో వాళ్లు మాత్రం అలా కాదు. ఆయన భార్య చిత్ర, కూతురు కీర్తన అనాథలకి అతను చేసే అంత్యక్రియల్లో భాగమవుతారు. రోడ్ల మీద, బస్టాండ్‌లు, రైల్వే స్టేషను, నదీతీరాల్లో అనాథలుగా పడిఉన్న శవాలకి విజయ్ కుమార్ ఎంతో శ్రద్ధగా చివరి క్రతువులు నిర్వహిస్తా రు. కోవిడ్ సమయంలో కూడా కుటుంబ సభ్యులు కూడా దగ్గరికి రాని మృతదేహాలకు ఈ కుటుంబం అంత్యక్రియలు చేసింది. 'ఈ పని చేస్తున్నందుకు ఎంతోమంది నిందించారు. అయినా మా పని ఎప్పుడూమానలేదు' అని చిత్రచెబుతున్నారు. గ్రంథాలయం, అనాథశ వాల అంత్యక్రియలు నిర్వహించే విజయ్ కుమార్‌కి తమిళ సంస్కృతి చిహ్నాలను కాపాడడం చాలా ఇష్టం. పురాతన వస్తు సముదాయాలు నిండిన ఆయన ఇల్లు ఒక చిన్నసైజు మ్యూజియంలా ఉంటుంది. దీనిగురించి ఆయన ఇలా అంటున్నారు. 'తిరుచ్చిలోని అన్ని గ్రామాలు తిరుగుతాను. కొన్ని సార్లు జిల్లా నుండి బయటికి కూడా వెళతాను. నేను సేకరించిన వస్తువులను తమిళం, ఇంగ్లీషు భాషల్లో డాక్యుమెం టరీ కూడా చేశాను. పరిశోధనల కోసం కాలేజీ విద్యార్థులు ఇక్కడికి వస్తుంటారు. పురాతన కాలంలో వాడిన నాగళ్లు, మట్టి కుండలు, ధాన్యం సేకరణ వస్తువులు, వెదురుబుట్టలు, వ్యవసాయరంగంలో వాడే వివిధ పనిముట్లు, నాణేలు, కరెన్సీ కాగితాలు వంటి వన్నీ సేకరిస్తాను' అని విజయ్ కుమార్ చెప్పారు.న్యాయవాద వృత్తిలో ఉన్న చిత్ర, ఎల్ఎల్‌బి చదువుతున్న కీర్తన తమ బిజీ లైఫ్‌లో కూడా విజయ్ కుమార్‌కి అండగా నిలవడం వెనుక ఒకే ఒక్క ఉమ్మడి లక్ష్యం దాగుంది. అది సమాజం పట్ల బాధ్యతగా ఉండడం.

# డీ లిమిటేషన్ కు లైన్ క్లియర్

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్లను 300 డివిజన్లను పెంచడంపై దాఖలైన 80 పిటిషన్లను తెలంగాణ హైకోర్టు కొట్టి వేసింది. ప్రస్తుత పరిస్థితుల్లో జోక్యం చేసుకోలేమని తెలిపింది. అభ్యంతరాలు తెలిపేందుకు ఇచ్చిన గడువు ముగిసిందని హైకోర్టు గుర్తు చేసింది. దీంతో ప్రభుత్వం గ్రేటర్ ను 300 వార్డులుగా విభజించడానికి అడ్డంకులు తొలగిపోయినట్ల యింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిని విస్తరి స్తూ, వార్డుల సంఖ్యను 150 నుండి 300కు పెంచుతూ ప్రభుత్వం డీలిమిటేషన్ ఉత్తర్వులు జారీ చేసింది. జీహెచ్ఎంసీ వార్డుల పునర్వి భజన అశాస్త్రీయంగా ఉందంటూ పలువురు కోర్టును ఆశ్రయించారు. పిటిషన్లపై విచారణ చేపట్టిన సింగిల్ జడ్జి జస్టిస్ విజయ్‌సేన్ రెడ్డి, తొలుత 300 వార్డుల జనాభా వివరాలు, మ్యాప్‌లను 24 గంటల్లో పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలని ఆదేశించారు. అయితే, దీనిపై ప్రభుత్వం అప్పీలుకు వెళ్లడంతో డివిజన్ బెంచ్ ఈ ఉత్తర్వులను పాక్షికంగా సవరించింది. కేవలం పిటిషనర్లు అభ్యంతరం వ్యక్తం చేసిన వార్డులు ముఖ్యంగా వార్డు నెం. 104 - షా అలీ బండా, 134 - లంగర్ హౌజ్ వివరాలు మాత్రమే బహిర్గతం చేయాలని స్పష్టం చేసింది. వార్డుల విభజనపై ప్రజలు తమ అభ్యంతరాలను సమర్పించడానికి హైకోర్టు అదనపు సమయం కేటాయించింది. తొలుత డిసెంబర్ 17తో ముగియాల్సిన గడువును కోర్టు డిసెంబర్ 19 వరకు పొడిగించింది. ప్రభుత్వం తరపున అడ్వొకేట్ జనరల్ డీలిమిటేషన్ అనేది ప్రభుత్వ విధానపరమైన నిర్ణయమని, ఇందులో కోర్టుల జోక్యం పరిమితంగా ఉండాలని వాదించారు. కేంద్ర సెన్సస్ కమిషనర్ ఆదేశాల ప్రకారం డిసెంబర్ 31, 2025 నాటికి ఈ ప్రక్రియ పూర్తి కావాల్సి ఉందని, అందుకే వేగంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటికే నోటిఫికేషన్లు జారీ చేశామని, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు.డీలి మిటేషన్ పై ప్రభుత్వానికి చాలా అభ్యంతరాలు వచ్చాయి. ఒకే వార్డు రెండు, మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లోకి వస్తోందని కొందరు ఫిర్యాదు చేశారు.కొన్ని వార్డుల్లో 18 వేల జనాభా ఉంటే, మరికొన్నింటిలో 70 వేల వరకు ఉండటంపై కార్పొరేటర్లు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. హయత్ నగర్ వంటి ప్రాంతాల్లో చారిత్రక కట్టడాలు ఒక వార్డులో, ఆ ప్రాంత పేరుతో ఉన్న మరో వార్డు వేరే చోట ఉండటంపై స్థానికులు వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు జీహెచ్ఎంసీ అధికారులు అభ్యంతరాలను స్వీకరిస్తూనే, మరోవైపు కోర్టు కోరిన వార్డుల మ్యాప్‌లను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. డిసెంబర్ 31లోగా తుది నివేదిక సిద్ధం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. దానికి సంబంధించి కోర్టు వద్ద అడ్డంకులు అన్నీ తొలగిపోయినట్లయింది.

## రెండో బిడ్డ ఉంటే ప్రభుత్వ ప్రోత్సహకం

**విజయవాడ,తెలంగాణ దిశ :** ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు ప్రభుత్వం త్వరలో కీలక నిర్ణయం తీసుకునే అవకాశముంది. ఆంధ్రప్రదేశ్ లో ఇకపై రెండో శిశువుకు జన్మనిస్తే ప్రోత్సాహకాలు ఇవ్వాలని చంద్రబాబు ప్రభుత్వం యోచిస్తుంది. ఆంధ్రప్రదేశ్ లో జనాభా తగ్గుతుండటంతో ఈ రకమైన నిర్ణయాన్ని త్వరలోనే చంద్రబాబు తీసుకుంటారని పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. దేశంలోనే కాదు.. ఏపీలోనూ అందులో దక్షిణాది రాష్ట్రాల్లో గత కొన్నిరోజులుగా జనాభా సంఖ్య తగ్గుతూ వస్తుంది. దీంతో ఏపీ ప్రభుత్వం రెండో బిడ్డను కంటే ప్రోత్సాహకాలు ఇచ్చే యోచనలో ఉందని అధికార వర్గాలు చెబుతున్నాయి. అలాగే ఆంధ్రప్రదేశ్ లో వృద్ధుల జనాభా పెరగడంతో పాటు సంతానోత్పత్తి రేటు తగ్గుదల ఆందోళన కలిగిస్తుంది.ఇదే విషయాన్ని చంద్రబాబు పదే పదే అనేక బహిరంగ సభల్లో ప్రస్తావిస్తున్నారు. ప్రతి వారు ఇద్దరు లేదా ముగ్గురు సంతానాన్ని కలిగి ఉండాలని చెబుతూ వస్తున్నారు. అయితే పెరుగుతున్న ఖర్చులు, ఆర్థిక భారం దృష్ట్యా చాలా మంది సింగిల్ శిశువుకే పరిమితమవుతున్నారు. దీంతో పాటు సంతాన సాఫల్యత పెంచేందుకు ప్రభుత్వ ఆధ్వర్యంలో ఫెర్టిలిటీ సెంటర్లను కూడా ఏర్పాటు చేయాలన్న ఉద్దేశ్యంలో ఉన్నట్లు ప్రచారం సాగుతుంది. జనాభా నియంత్రణ నుంచి జనాభా సుస్థిరత వైపు ప్రభుత్వ పాలసీని మార్చుకుని చంద్రబాబు ఆ దిశగా త్వరలోనే కీలక ప్రకటన చేయనున్నారని తెలిసింది. ఆంధ్రప్రదేశ్‌లో జనాభా సంక్షోభం ప్రమాద ఘంటికలు మోగిస్తోంది.రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు ఆందోళనకరంగా పడిపోవడంతో, భవిష్యత్తులో తలెత్తే తీవ్ర పరిణామాలను నివారించేందుకు ప్రభుత్వం కీలక చర్యలకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా ఫ్రాన్స్, హంగేరీ వంటి దేశాల్లో అమలు చేస్తున్న తరహాలో 'రెండో బిడ్డను కనేవారికి' ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించే ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు ఓ అధికారి వెల్లడించారు. ఇటీవల అమరావతిలో జరిగిన 5వ కలెక్టర్ల సదస్సులో ఈ ఆందోళనకరమైన గణాంకాలను రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ బయటపెట్టారు. జాతీయ సగటు 28.4 ఏళ్లతో పోలిస్తే, ఏపీలో సగటు వయసు 32.5 ఏళ్ళుగా ఉందని, ఇది రాష్ట్రం వేగంగా వృద్ధాప్యం వైపు వెళ్తోందనడానికి సంకేతమని ఆయన వివరించారు. రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు 1.5కు పడిపోయిందని, ఇది సాధారణంగా ఉండాల్సిన 2.1 కంటే చాలా తక్కువని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ. పనిచేయని వయసు జనాభా పెరుగుతోంది. ఇకపై పిల్లల్ని కనేలా కుటుంబాలను ప్రోత్సహించడంపైనే మన దృష్టి పెట్టాలనడం దీనిని సూచిస్తుంది

# ఇండియా వైపు అమెరికన్ కంపెనీలు

ఒకప్పుడు అమెరికా కంపెనీలు భారతదేశంలో పెట్టుబడి పెట్టడానికి అంతగా ఆసక్తిని చూపించేవి కాదు. ఒకవేళ పెట్టుబడులు పెట్టినప్పటికీ అనేక రకాల షరతులతో ఇక్కడికి వచ్చేవి. మనదేశంలో స్థిరమైన ప్రభుత్వాలు ఏర్పడకపోవడం వల్ల విదేశీ పెట్టుబడిదారులలో నమ్మకం ఉండేది కాదు. దీంతో కంపెనీలు ఏర్పాటు కాకపోవడంతో దేశానికి అంతగా ఆదాయం ఉండేది కాదు. 2014 నుంచి ఇప్పటివరకు దేశంలో స్థిరమైన ప్రభుత్వాలు ఏర్పడటం వల్ల పెట్టుబడిదారుల్లో నమ్మకం కలిగింది. దీనికి తోడు ప్రభుత్వాలు తీసుకుంటున్న నిర్ణయాలు కంపెనీలకు అనుకూలంగా ఉంటున్నాయి. ముఖ్యంగా అమెరికన్ కంపెనీలు భారతదేశంలో భారీగా పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నాయి.అమెరికన్ కంపెనీలు భారతదేశంలో పెట్టుబడులు పెట్టడం ఆ దేశ అధ్యక్షుడు ట్రంప్ కు ఏ మాత్రం ఇష్టం లేదు. అందువల్లే భారత్ మీద నిత్యం చిమ్ముతూనే ఉన్నాడు. భారతదేశంలో పెట్టుబడులు పెట్టకుండా అమెరికా కంపెనీలను నియంత్రించడానికి ప్రయత్నిస్తున్నాడు. 145 కోట్ల వినియోగదారుల మార్కెట్ ఉన్న భారతదేశంలో పెట్టుబడులు పెట్టకపోతే తమకు లాభాలు రావని అమెరికన్ కంపెనీలు భావించి.. మనదేశంలో భారీగా పెట్టుబడి పెడుతున్నాయి. మైక్రోసాఫ్ట్ నుంచి మొదలు పెడితే అమెజాన్ వరకు అన్ని కంపెనీలు భారతదేశానికి క్యూ కడుతున్నాయి.అమెజాన్ ఇప్పటికే భారత దేశంలో విస్తృతంగా వ్యాపార కార్యకలాపాలు సాగిస్తోంది.. మరో మూడు లక్షల కోట్ల పెట్టుబడి పెట్టడానికి ఆ కంపెనీ ముందుకు వచ్చింది. మైక్రోసాఫ్ట్ కూడా 1,50,000 కోట్లతో పెట్టుబడి పెట్టడానికి ముందుకు వచ్చింది. గూగుల్ కూడా అత్యంత విలువైన డాటా సెంటర్లను ఏర్పాటు చేస్తోంది. భవిష్యత్తు కాలంలో ఇంకా ఎక్కువ స్థాయిలో కార్యకలాపాలు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని గూగుల్ ప్రకటించింది.. వాస్తవానికి ఈ మూడు సంస్థలు భారతదేశంలో పెట్టుబడులు పెట్టడానికి ముందు.. ఆ కంపెనీ ప్రతినిధులను ట్రంప్ కలిశాడు.. మనదేశంలో పెట్టుబడులు పెట్టకుండా నిలిపివేయడానికి ప్రయత్నించాడు. కానీ ఆ కంపెనీలు ఏమాత్రం అందుకు ఒప్పుకోలేదు.అమెరికన్ కంపెనీలు భారతదేశంలోకి విపరీతంగా పెట్టుబడులు పెడుతున్న నేపథ్యంలో ట్రంప్ ఏమాత్రం సహించలేకపోతున్నాడు. భారతదేశం మీద ఏదో ఒక రకంగా విమర్శలు చేస్తూనే ఉన్నాడు.. అమెరికన్ కంపెనీలను తీవ్రస్థాయిలో తప్పుపడుతున్న ట్రంప్.. తన రియల్ ఎస్టేట్ కంపెనీ ద్వారా ఇండియాలోనే పెట్టుబడులు పెడుతుండడం విశేషం. ఇప్పటికే హైదరాబాదులో ట్రంప్ టవర్స్ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని మొదలుపెట్టాడు అమెరికా అధ్యక్షుడు.

భవిష్యత్ కాలంలో తన వ్యాపారాన్ని ఇంకా పెంచుకునేందుకు ప్రయత్నిస్తున్నాడు. కానీ అమెరికన్ కంపెనీలను మాత్రం నిలువరిస్తున్నాడు.ట్రంప్ కు షాక్ ఇస్తూ అమెరికన్ కంపెనీలు భారతదేశంలో పెట్టుబడులు పెట్టడం వల్ల.. ఆర్థిక రంగం సమూల మార్పులకు గురవుతుందని విశ్లేషకులు చెబుతున్నారు. ప్రస్తుతం భారత్ ప్రపంచ ఆర్థిక శక్తులలో నాలుగో స్థానంలో ఉంది. ఇదే స్థాయిలో అమెరికన్ కంపెనీలు పెట్టుబడులు పెడితే నాలుగో స్థానం నుంచి మూడో స్థానానికి చేరుకునే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఒకప్పుడు చైనా సహాయంతో రష్యా స్థానాన్ని అమెరికా లాగేసుకుందని.. అయితే ఇప్పుడు చైనా ను అమెరికా నమ్మదని.. అమెరికాను కూడా చైనా నమ్మదని ఆర్థిక విశ్లేషకులు అంటున్నారు.. పైగా చైనాలో తన పెట్టుబడులను వెనక్కి తీసుకోవడానికి అమెరికా ఇష్టపడదని.. చైనాలో నియంతృత్వ ప్రభుత్వం ఉండడంతో అమెరికా కంపెనీలు ప్రత్యామ్నాయంగా భారత్ వైపు చూస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. పైగా భారత దేశంలో 145 కోట్ల జనాభా ఉన్న నేపథ్యంలో అమెరికన్ కంపెనీలు ఇక్కడ పెట్టుబడులు పెడుతున్నాయని నిపుణులు పేర్కొంటున్నారు. మరో వైపు మెరికా భారతదేశంపై వాణిజ్య ఒత్తిడి పెడుతున్నప్పటికీ, దాని సొంత ఆర్థిక?సాంకేతిక క్షేత్రాలు నష్టపోతున్నాయి. ట్రంప్ విదేశాంగ విధానం విఫలమనే ఆరోపణలు ఎదుగుతున్నాయి. భారత్‌తో పోలిస్తే, ఇజ్రాయెల్, రష్యా, గూగుల్ వంటి శక్తులు భారత్‌తో భాగస్వామ్యాలు పెంచుతున్నాయి.భారత్‌పై అదనపు సుంకాలు విధించి, వ్యవసాయ ఎగుమతులను (ముఖ్యంగా బియ్యం) నిరోధించాలని అమెరికా ప్రయత్నిస్తోంది. ఈ చర్యలు అక్కడి రైతులను కూడా ఆగ్రహపరుస్తున్నాయి. పాకిస్తాన్‌తో సన్నిహితత్వం కలిగి ఉండటం వల్ల ట్రంప్ విదేశ విధానం ప్రశ్నార్థకమవుతోంది, దీనికి నోబెల్ బహుమతి వ్యామోహం కూడా కారణంగా చెబుతున్నారు.గూగుల్ 2029 నాటికి భారత్‌లో 70 మిలియన్ డాలర్ల పెట్టుబడితో డేటా సెంటర్ నిర్మిస్తానని ప్రకటించింది. భారత్ డేటా సెంటర్ల ర్యాంకింగ్‌లో 14వ స్థానంలో ఉంది, అమెరికా, రష్యా, చైనా ముందున్నాయి. ఆసియా నిపుణులపై అమెరికా పరిమితులు వల్ల భారతీయులు కెనడా, ఆస్ట్రేలియా, యూకే వైపు మళ్లుతున్నారు. మైక్రోసాఫ్ట్ కూడా ఇలాంటి ప్రణాళికలు ప్రకటించింది, దీనివల్ల భారత్‌లో ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి.ఇజ్రాయెల్ భారత్‌తో రక్షణ ఒప్పందం కుదుర్చుకుంది. దేశంలోనే ఆయుధాల తయారీకి ముందుకు వచ్చింది. స్థానిక సంస్థలతో కలిసి ఈ ప్రాజెక్టులు అమలు చేస్తారు, దీనివల్ల పాకిస్తాన్, టర్కీలకు షాక్ ఇచ్చారు. అమెరికా ఈ అభివృద్ధిని ఎలా తీసుకుంటుందనే ఆందోళన పెరిగింది. రష్యా కూడా ఆయుధ తయారీలో భారత్‌తో సహకారం పెంచుతోంది. అమెరికా పాకిస్తాన్‌తో క్రిటికల్ మినరల్స్ ఒప్పందం చేసుకుంది, గనుల నుంచి వనరులు త్వరగా వెలికితీయాలని ప్రణాళికిస్తోంది. భారత్‌పై టారిఫ్‌లు వేస్తున్నప్పుడు, పాకిస్తాన్‌లో పెట్టుబడులు పెంచడం వివాదాస్పదంగా మారింది.

# ప్రైవేట్ మిల్లర్ల దోపిడీ

**నిజామాబాద్,తెలంగాణ దిశ :** వడ్లను ఆరబెట్టే స్థలాలు లేక రైతులు ప్రైవేటు మిల్లర్లను ఆశ్రయిస్తూ పచ్చి వడ్లను అమ్ముతున్నారు. జిల్లాలో కురుస్తున్న వర్షాలతో వడ్లను నిల్వ చేయలేక, తక్కువ ధరకే విక్రయిస్తున్నారు. ఇదే అదునుగా భావించి మిల్లర్లు క్వింటాల్‌కి రూ.1,950 మాత్రమే ఇస్తున్నారు. దీనికితోడు నాలుగున్నర కిలోల తరుగు తీస్తున్నారు. లోకల్ ఏజెంట్లకు రూ.100 కమిషన్ చెల్లించి, పేమెంట్ కోసం నెల రోజుల గడువు విధిస్తున్నారు. వెంటనే డబ్బులు కావాలంటే రూ.1,000కి రూ.200 కటింగ్ చేస్తూ దోచేస్తున్నారు. ఇప్పటికే గ్రామాల్లో కమిషన్ ఏజెంట్లను నియమించి సుమారు లక్ష క్వింటాళ్ల వడ్లు సేకరించారుఈసారి అధిక వర్షాలు రైతులను ముంచాయి. జిల్లాలో 5.60 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు కాగా, అధికంగా 4.42 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. ప్రభుత్వం రూ.500 బోనస్ ప్రకటించడంతో 4 లక్షల ఎకరాల్లో సన్న వడ్లు సాగు చేశారు. సాగునీరు, బోర్లకు కరెంట్ సరఫరా మెరుగుపడటంతో వ్యవసాయ భూములన్నీ సాగులోకి వచ్చాయి. గత నెలలో కురిసిన భారీ వర్షాలతో 28,131 ఎకరాల్లో పంట నష్టం జరిగింది. మిగతా చోట్ల వర్షాల కారణంగా దిగుబడి తగ్గింది. ఎకరానికి 40 బస్తాల దిగుబడి రావాల్సి ఉండగా, 35 బస్తాలకు మించలేదు. బోధన్ డివిజన్‌లోని 10 మండలాల్లో 20 రోజుల కిందే కోతలు ప్రారంభమయ్యాయి. వరుస వర్షాలు, తుఫాన్ హెచ్చరికలు అన్నదాతలను కలవరపెడుతున్నాయి. ప్రభుత్వ ధాన్యం సేకరణపై ప్రైవేట్ మిల్లర్ల ప్రభావం పడుతోంది. జిల్లా సివిల్ సప్లయ్స్ శాఖ అధికారులు 12.5 లక్షల మెట్రిక్ టన్నుల వడ్ల దిగుబడి అంచనా వేయగా, అందులో 9 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు లక్ష్యంతో మొత్తం 661 సెంటర్లు తెరవనున్నారు. ఇప్పటికే బోధన్ డివిజన్‌లోని 108 సెంటర్లు ప్రారంభమయ్యాయి. రైతులకు 17 శాతం తేమతో 'ఏ' గ్రేడ్ వడ్లు క్వింటాల్?కు ధర రూ.2,389, కామన్ రకం క్వింటాల్?కు రూ.2,369 రేటు నిర్ణయించగా, సన్న వడ్లకు రూ.500 బోనస్ చెల్లిస్తోంది. వర్షాల భయం, కల్లాల కొరతతో రైతులు ప్రైవేట్ మిల్లర్ల వైపు మొగ్గు చూపుతున్నారు.

# తప్పొప్పుకుంటే కేసు మూసివేత

## -జరిమానా చెల్లించాలి ఫెమా ఉల్లంఘనపై ఫ్లిప్‌కార్ట్‌కు ఇడి బంఫర్ ఆఫర్




న్యూఢిల్లీ : విదేశీ మారక నిర్వహణ చట్టం (ఫెమా) ఉల్లంఘలను ఒప్పుకొని, జరిమానా చెల్లిస్తే కేసును మూసివేస్తామని ఫ్లిప్‌కార్ట్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) బంఫర్ ఆఫర్ ఇచ్చింది. బహుళజాతి కంపెనీ వాల్‌మార్ట్‌కు చెందిన ఫ్లిప్‌కార్ట్‌పై ఫెమా ఉల్లంఘనల కేసు దాదాపు నాలుగేళ్ల నుంచి కొనసాగుతోంది. ఈ కేసును పరిష్కరించుకోవడానికి అవకాశం కల్పిస్తోన్నట్లు ఇడి పేర్కొంది. ఫ్లిప్‌కార్ట్ తన తప్పును అంగీకరించి జరిమానా చెల్లించడం ద్వారా సుదీర్ఘ న్యాయపరమైన చిక్కులు లేకుండా కేసును మూసివేయడానికి ఇడి హామీ ఇచ్చింది. ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ ఇండియా రెండింటి పెట్టుబడులు, ఫెమా ఉల్లంఘనలపై ఇడి చాలా కాలంగా దర్యాప్తు చేస్తోంది. రెండు కంపెనీలు ఫెమా నిబంధనలను ఉల్లంఘించాయని, వారి ప్లాట్‌ఫామ్‌లపై డిస్కౌంట్లను అందించడం ద్వారా అమ్మకాలను పెంచడానికి ప్రయత్నించాయని ప్రధాన ఆరోపణ. విదేశీ పెట్టుబడి నిబంధనల ఉల్లంఘనలపై తొలిసారి 2021లో ఫ్లిప్‌కార్ట్, దాని అనుబంధ సంస్థలు, కొంతమంది వ్యక్తులకు ఇడి షో-కాజ్ నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసులు 2009 నుంచి 2015 మధ్య కార్యకలాపాలకు సంబంధించినవి. కాగా.. ఆ సమయంలో అమెరికన్ దిగ్గజం వాల్‌మార్ట్ ఫ్లిప్‌కార్ట్‌లో పెట్టుబడి పెట్టలేదు.

2018లో వాల్‌మార్ట్ ఫ్లిప్‌కార్ట్‌లో మెజారిటీ వాటాను సొంతం చేసుకుంది. అయితే 2016 నుంచి ఫ్లిప్‌కార్ట్‌పై దర్యాప్తు కొనసాగుతోంది. ఏప్రిల్ 2025లో కంపెనీకి కొత్త నోటీసు పంపింది. కాంపౌండింగ్ అనేది ఫారిన్ ఎక్స్ఛేంజ్ మేనేజ్‌మెంట్ యాక్ట్ కింద ఒక నిబంధన. ఇది ఉల్లంఘనలకు పాల్పడిన సంస్థలు వాటి తప్పును స్వచ్ఛందంగా అంగీకరించడానికి,నిర్ణీత జరిమానా చెల్లించడానికి, తద్వారా క్రిమినల్ ప్రాసిక్యూషన్ లేదా సుదీర్ఘ న్యాయపరమైన అడ్డంకులను నివారించడానికి వీలు కల్పిస్తుంది. రెగ్యులేటరీ సంస్థలు కేసులను సమర్థవంతంగా, వేగంగా పరిష్కరించడానికి ఇది ఒక మార్గం. ఇడి ఇచ్చిన ఈ ఆఫర్‌ను ఫ్లిప్‌కార్ట్ అంగీకరిస్తుందా..? లేదా..? వేచి చూడాలి.

# గొట్టిపాటికి కలిసి రాని కాలం

**విజయవాడ,తెలంగాణ దిశ :** కొందరు మంత్రుల తీరుతో సీఎం చంద్రబాబు అసంతృ ప్తితో ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. నిన్న జరిగిన క్యాబినెట్ సమావే శంలో సీఎంఫైర్ అయినట్లు సమాచారం. ముఖ్యంగా విద్యుత్ శాఖపై తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల చార్జీలు తగ్గించిన సంగతి తెలిసిందే. ట్రూ డౌన్ పేరిట రాష్ట్ర ప్రభుత్వం చార్జీలను తగ్గించింది.చార్జీలు తగ్గించడం ఉమ్మడి ఏపీలో ఇదే తొలిసారి. కానీ దీనిపై విద్యుత్ శాఖ ప్రజల్లోకి బలంగా వెళ్లకపోవడంపై చంద్రబాబు ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. భారీ ఎత్తున చార్జీలు తగ్గిస్తే ప్రచారం చేసుకోకపోతే ఎలా అంటూ క్యాబినెట్ సమావేశంలో చంద్రబాబు ప్రశ్నించినట్లు తెలుస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం చేస్తుంటే ఏం చేస్తున్నారు అని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను చంద్రబాబు మందలించినట్లు తెలుస్తోంది.వాస్తవానికి క్యాబినెట్ సమా వేశం జరిగిన ప్రతిసారి మంత్రుల వ్యవహార శైలి చర్చకు వస్తోంది. కొంతమంది మంత్రులకు ఉద్వాసన తప్పదని ప్రచారం జరుగుతోంది.

కానీ కూటమి అధికారంలోకి వచ్చి 16 నెలలు మాత్రమే అవుతోంది. సాధారణంగా మంత్రివర్గ విస్తరణ అనేది రెండేళ్లకు ఒకసారి జరుపుతారు. గత వైసిపి ప్రభుత్వం అయితే అధికారంలోకి వచ్చిన మూడేళ్ల తరువాత విస్తరణ చేపట్టింది. కానీ చంద్రబాబు సర్కార్లో అధికారంలోకి వచ్చిన మూడు నెలల తరువాత నుంచి వింత ప్రచారం జరిగింది. మంత్రుల మార్పు ఉంటుందన్నది దాని సారాంశం. కానీ అటువంటిదేమీ లేకుండా పోయింది.అయితే తాజాగా విద్యుత్ చార్జీలకు సంబంధించి ప్రజలకు చెప్పుకోవడంలో విఫలమయ్యా మన అసంతృప్తి చంద్రబాబులో కనిపిస్తోంది.

దీనిపై సంబంధిత మంత్రి గొట్టిపాటి రవికుమార్ పై చంద్రబాబు ఆగ్రహంగా ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. అయితే క్యాబినెట్ సమావేశం జరిగిన ప్రతిసారి ఇటువంటి ప్రచారం జరగడం సర్వసాధారణంగా మారింది. ఇందులో ఎంత మాత్రం నిజం లేదని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. వాస్తవాని కి ఉత్తరాంధ్ర, ఉభయగోదావరి, కోస్తా, రాయలసీమ జిల్లాల నుంచి నలుగురు మంత్రులపై వేటు అని ఎప్పటినుంచో ప్రచారం సాగిస్తున్నా రు. కానీ ప్రభుత్వం మాత్రం అటువంటి చర్యలకు దిగలేదు. ఇప్పుడు మంత్రి గొట్టిపాటి రవికుమార్ పై వేటు అంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. అయితే రాజకీయంగా ఆయన బలమైన నేత. ఆయనపై ఎటువంటి చర్యలు తీసుకునే అవకాశమే లేదని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# బనకచర్ల డీపీఆర్ కోసం టెండర్లు

**మహబూబ్ నగర,తెలంగాణ దిశ :**పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టు విషయంలో ఏపీ, కేంద్రం ఒక్కటయ్యాయి. ప్రాజెక్టుపై తెలంగాణతో పాటు కర్నాటక, తాజాగా మహారాష్ట్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నా పట్టించుకోని ఏపీ సీఎం చంద్రబాబు.. తన మిత్ర పక్షమైన బీజేపీ అండతో బనకచర్లపై వేగం పెంచారు. ఈ క్రమంలో డిటెయిల్డ్ ప్రాజెక్ట్? రిపోర్టు (డీపీఆర్) తయారీ కోసం ఏపీ ప్రభుత్వం టెండర్లను పిలిచింది. అదే రోజు నుంచి సంస్థలకు టెండర్ డాక్యుమెంట్ అందుబాటులో ఉంచింది. ఈ నెల 22న ఉదయం 11 గంటల వరకు టెండర్ డాక్యుమెంట్లను సమర్పించేలా గడువు విధించింది. టెండర్ డిపాజిట్ రూ.7.75 లక్షలుగా పేర్కొన్న ఏపీ.. పని విలువను రూ.9.2 కోట్లుగా వెల్లడించింది. ఈ విషయమై 20 రోజుల క్రితమే తెలంగాణ సర్కార్‌కు కేంద్ర జలశక్తి శాఖ లేఖ రాసినట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ప్రాజెక్టుకు టెక్నో ఎకనామికల్ అప్రైజల్స్ ఇవ్వబోతున్నామని ఆ లేఖలో పేర్కొన్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ప్రాజెక్టుకు సంబంధించి ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టు (పీఎఫ్ఆర్)ను కొద్ది నెలల క్రితం కేంద్రానికి ఏపీ సమర్పించింది. దీంతో ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతులు ఇవ్వవద్దంటూ కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి లేఖ రాయగా, ఈ మేరకు కేంద్రం రిప్లై ఇచ్చినట్టు తెలిసింది. ఏపీ చేపట్టిన పోలవరం బనకచర్ల ప్రాజెక్టుపై మహారాష్ట్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రాజెక్టును వరద జలాల ఆధారంగా కడుతున్నట్టు ఏపీ చెబుతున్నదని.. అయితే, ఆ వరద జలాలు ఎగువ రాష్ట్రాలు వాడుకోగా మిగిలిన జలాలనే మళ్లిస్తారా లేదా అన్నది క్లారిటీ లేదని పేర్కొంది. ఎగువ రాష్ట్రాలు ఇప్పటికే చేపట్టిన ప్రాజెక్టులకు దీని వల్ల నష్టం జరిగే అవకాశం ఉంటుందని ఆందోళన వ్యక్తం చేసింది. గోదావరి జలాలను కృష్ణా బేసిన్ మీదుగా పెన్నా బేసిన్‌కు తరలిస్తున్నారు కాబట్టి.. బచావత్ ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం ఆ తరలించే జలాల్లో తమకూ వాటా ఇవ్వాల్సిందేనని తేల్చి చెప్పింది. ఈ మేరకు పోలవరం బనకచర్ల ప్రాజెక్ట్ పీఎఫ్ఆర్‌పై తాజాగా సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ)కు మహారాష్ట్ర తన అభ్యంతరాలను తెలియజేసింది. పీఎఫ్ఆర్‌లో పేర్కొన్న అంశాలపై ఎగువ రాష్ట్రాలు క్రాస్ ఎగ్జామినేషన్ చేసే అవకాశం ఇవ్వాలని కోరింది. 1978 బచావత్ ట్రిబ్యునల్ అవార్డు కూడా పోలవరం ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటిని కృష్ణా బేసిన్‌కు మళ్లిస్తున్న 80 టీఎంసీల జలాల్లో కృష్ణా బేసిన్‌లోని రాష్ట్రాలైన నాటి ఉమ్మడి ఏపీకి 45 టీఎంసీలు, కర్నాటకకు 21, మహారాష్ట్రకు 14 టీఎంసీల చొప్పున వాటాను కేటాయించిందని గుర్తు చేసింది.ప్రస్తుతం ఏపీ పోలవరం ద్వారా ఇప్పటికే 80 టీఎంసీలను మళ్లిస్తున్నదని, పోలవరం బనకచర్ల లింక్ ప్రాజెక్టు ద్వారా ఇప్పుడు మరో 243 టీఎంసీలను మొత్తంగా 323 టీఎంసీలను కృష్ణాకు మళ్లించనుందని పేర్కొంది. కాబట్టి బచావత్ ట్రిబ్యునల్ అవార్డు గతంలో నిర్దేశించిన నిష్పత్తి ప్రకారం ఆ మళ్లించే జలాల్లోనూ తమకు వాటా ఇవ్వాల్సిందేనని తేల్చి చెప్పింది. కేంద్రం పీబీ లింక్ ప్రాజెక్టుకు అనుమతిస్తే అవార్డు ప్రకారం తమ వాటా వినియోగించుకుంటామని ఆ లేఖలో స్పష్టం చేసింది. ఇందులో పొరుగు రాష్ట్రాలతో సంప్రదించాల్సిన పనికూడా లేదని స్పష్టం చేసింది. వరద జలాల ఆధారంగా ప్రాజెక్టులను నిర్మించినట్టయితే.. వాటి డీపీఆర్‌ల తయారీకి మార్గదర్శకాలు ఉంటే పంపించాలని, తాము కూడా వరద ఆధారిత ప్రాజెక్టుల డీపీఆర్‌లను పంపుతామని మహారాష్ట్ర తెలిపింది. తమ రాష్ట్రంలోనూ విదర్భ తదితర కరువు పీడిత ప్రాంతాలున్నాయని ఆ లేఖలో గుర్తుచేసింది.బనకచర్ల విషయంలో ఏపీ దూకుడుపై తెలంగాణ ప్రభుత్వం మొదటి నుంచీ ఆందోళన వ్యక్తం చేస్తున్నది. బనకచర్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతులు ఇవ్వవద్దని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్రానికి లేఖలు రాయడంతో పాటు.. రెండు రాష్ట్రాల సీఎంలతో కేంద్రం ఏర్పాటు చేసిన మీటింగులోనూ పాల్గొన్నారు. ఆనాడు లోపల బనకచర్ల గురించి చర్చ జరగలేదని చెప్పినా.. ఏపీ ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు బయట మీడియాతో బనకచర్లను కట్టితీరుతామని చెప్పారు. ఇప్పుడు ఆ వ్యవహారం డీపీఆర్ తయారీకి టెండర్ల వరకు వచ్చింది.

## సైబర్ నేరగాళ్లే కాదు..

# దోస్తులతోను జాగ్రత్త



**హైదరాబాద్,తెలంగాణ దిశ :** సైబర్ నేరగాళ్లే కాదు.. తనతో స్నేహం చేస్తున్న దోస్తులతోను అమ్మాయిలు ఇకపై జాగ్రత్తగా ఉండాల్సిందే. ఎందుకంటే ఢిల్లీలో జరిగిన ఓ సంఘటన అందరిని షాక్‌కు గురి చేసింది. వివరాల్లోకి వెళితే.. సోషల్ మీడియాలో పరిచయం అయిన ఓ యువతి, మరో యువతితో స్నేహం చేసింది. తన పర్సనల్ విషయాలను బాధిత యువతితో పంచుకుంది. అనంతరం కొద్ది రోజులకు వారి మధ్య స్నేహం పెరిగిపోయింది. దీంతో సోషల్ మీడియా ద్వారా పరిచయం అయిన యువతి.. మరో యువతి ప్రైవేట్ వీడియోలు, ఫోటోలను పంచుకోవడానికి ఒప్పించింది. అనంతరం ఇరువురు వారి వారి ప్రైవేట్ కంటెంట్‌ను పంచుకున్నారు. దీంతో ఆన్ లైన్ లో పరిచయం అయిన యువతి అసలు రంగు బయటపడింది. తాను అడిగినంత డబ్బులు ఇవ్వక పోతే.. తనతో పంచుకున్న ప్రైవేట్ కంటెంట్‌ను యువతి బంధువులకు షేర్ చేస్తానని బెదిరించింది. దీంతో ఆ యువతి వెంటనే పోలీసులను ఆశ్రయించడంతో.. అసలు విషయం బయట పడింది. మనోజ్ వర్మ అనే యువకుడు సోషల్ మీడియాలో ఫేక్ మహిళా ప్రొఫైల్ ను క్రియేట్ చేసుకొని ఇదంతా చేసినట్లు పోలీసులు గుర్తించారు. అనంతరం యువకుడిని అరెస్టు చేసిన పోలీసులు నేరంలో ఉపయోగిం చిన వాట్సాప్ చాట్‌లు, అశ్లీల వీడియోలు, నకిలీ ఫేస్‌బుక్ ఖాతాలను కలిగి ఉన్న ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన యువతులకు స్పష్టమైన హెచ్చరికగా నిలిచింది. ఆన్‌లైన్‌లో ఎవరి పట్లనైనా పూర్తి నమ్మకం ఉంచకూడదు, ప్రత్యేకంగా వ్యక్తిగత సమాచా రం, ప్రైవేట్ కంటెంట్ పంచుకునే ముందు అనేక సార్లు ఆలోచించాలి. స్నేహం పేరుతో మోసగాళ్లు దగ్గరయ్యే అవకాశాన్ని గుర్తించి జాగ్రత్తగా ఉండటం తప్పనిసరి అని ఢిల్లీలో జరిగిన ఈ మోసం దేశవ్యాప్తంగా ఉన్న యువతి యువకులకు హెచ్చరికలు జారీ చేస్తుంది.

## రంగంపేటలో కోతుల బెడద..

# వీధుల్లో తిరగలేకపోతున్న ప్రజలు..

### పట్టించుకోని అధికారులు



**కొల్చారం,తెలంగాణ దిశ :** కొల్చారం మండలంలోని ప్రముఖ వ్యాపార వాణిజ్య కేంద్రమైన రంగంపేటలో కోతుల బెడదతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం లేవగానే వందల సంఖ్యలో కోతులు గ్రామంలోని వీధులలో తిరుగుతున్నాయి. తరచూ రోడ్డు మార్గంలో వెళుతున్న చిన్నపిల్లలు మహిళలు పై కోతులు దాడులు చేస్తున్నాయి. దీంతో గత కొన్ని రోజులుగా చాలామంది గ్రామస్తులు ఆస్పత్రుల పాలయ్యారు. కోతుల సమస్య పరిష్కరించాలని గ్రామస్థులు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పంచాయతీ అధికారులు కానీ అటవీశాఖ అధికారులు కానీ పట్టించుకోవడం లేదు. గ్రామంలో కోతులు ఇండ్లలోకి జొరబడి ఆహార పదార్థాలను తీసుకెళ్తుండడంతో పస్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా గ్రామంలోని కోతుల సమస్యను పరిష్కరించేలా గ్రామ పంచాయతీ, అటవీ శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# ఈ ఏడాది 1040 మంది మావోయిస్టుల లొంగుబాటు



## – 2025లో ఇదే అత్యధికం
## – ఛత్తీస్‌గఢ్ పోలీస్ డేటా

రాయ్ పూర్ : ఛత్తీస్‌గఢ్‌లో వరుస ఎన్‌కౌంటర్లతో మావోయిస్టులు పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోతున్నారు. అదేస్థాయిలో లొంగిపోతున్నారు. ఈ ఏడాది ఛత్తీస్‌గఢ్‌లో వెయ్యి మందికి పైగా మావోయిస్టులు సరెండరయ్యారు. ఆ రాష్ట్ర పోలీసు సమాచారాం ఇదే విషయాన్ని వెల్లడిస్తున్నది.

ఈ డేటా ప్రకారం.. 2025లో ఇప్పటి వరకు ఛత్తీస్‌గఢ్‌లో 1040 మంది మావోయిస్టులు ఆయుధాలు వీడి లొంగిపోయారు. ఒక్క ఏడాదిలో లొంగిపోయిన మావోయిస్టుల సంఖ్య ఇదే అత్యధికం కావటం గమనార్హం. గతేడాది ఈ సంఖ్య 881గా ఉన్నది. గత రెండేండ్లలో లొంగిపోయిన మావోయిస్టుల సంఖ్య అనూహ్య పెరుగుదలను చూసింది. 2020లో 344 మంది మావోయిస్టులు లొంగిపోయారు. 2021లో ఈ సంఖ్య 544గా, 2022లో 417గా, 2023లో 414గా ఉన్నది. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఇప్పటికే దేశంలో మావోయిస్టులను సమూలంగా నిర్మూలించాలనే లక్ష్యంతో ఉన్నది. వచ్చే ఏడాది మార్చి 31ని ఇందుకు డెడ్‌లైన్‌గా విధించుకున్నది. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా కూడా పదేపదే ఇదే విషయాన్ని చెప్తున్నారు. ఈ గడువు దగ్గర పడటానికి దాదాపు ఆరు నెలల సమయం మాత్రమే మిగిలి ఉన్నది. కాబట్టి 2025 ముగింపు నాటికి మావోయిస్టుల లొంగుబాటు రికార్డు స్థాయిలో ఉండొచ్చని పోలీసు వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ వారంలో మధ్యస్థ స్థాయి నుంచి సీనియర్ స్థాయి క్యాడర్ వరకు మరరో రౌండ్ లొంగుబాటు జరుగుతుందని తాము ఆశిస్తున్నట్టు కేంద్ర సాయుధ పోలీసు దళాల అధికారులు చెప్తున్నారు. నవంబర్ 1న జరిగే రాష్ట్ర వ్యవస్థాపక దినోత్సవ వేడుకలకు హాజరు కావడానికి ప్రధాని మోడీ ఛత్తీస్‌గఢ్ పర్యటనకు వెళ్లనున్న నేపథ్యంలో ఈ లొంగుబాటు జరగనున్నదని తెలుస్తున్నది. ఈనెల 8న తమపై మొత్తం రూ.48 లక్షల రివార్డును కలిగి ఉన్న 16 మంది మావోయిస్టులు నారాయణ్‌పూర్ జిల్లా పోలీసుల ముందు లొంగిపోయారు. ఇక కేంద్ర గడువుకు ముందే ఛత్తీస్‌గఢ్.. వార్షిక డైరెక్టర్ జనరల్స్ ఆఫ్ పోలీస్(డీజీపీ), ఇన్‌స్పెక్టర్ జనరల్స్ ఆఫ్ పోలీస్ (ఐజీపీ)ల సమావేశానికి ఆతిథ్యం ఇవ్వనున్నది. గతేడాది ఈ సమావేశం ఒడిశాలో జరిగింది. ఈ ఏడాది వార్షిక సమావేశం నవంబర్ 28-30 మధ్య నయా రాయ్ పూర్‌లో జరిగే అవకాశం ఉన్నది. కేంద్ర హెూం మంత్రి ఈ 60వ సదస్సునను ప్రారంభించే అవకాశం ఉన్నప్పటికీ.. రెండో రోజు కార్యక్రమంలో ప్రధాని మోడీ కూడా పాల్గొని పోలీసు ఉన్నతాధికారులను ఉద్దేశించి ప్రసంగిస్తారని ఛత్తీస్‌గఢ్‌లోని సీనియర్ అధికారి ఒకరు చెప్పారు.

# గేమ్ ఛేంజర్ గా విజయవాడ రహదారి



**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణ రాజధాని హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ వాణిజ్య కేంద్రం విజయవాడ మధ్య ప్రయాణ సమయం భారీగా తగ్గబోతోంది. 6-7 గంటల సమయాన్ని కేవలం 2 గంటల్లోనే చేరుకునేలా ఒక బృహత్తర ప్రాజెక్టు శరవేగంగా ముందుకు కదులుతోంది. రెండు నగరాల మధ్య కొత్త 6-లేన్ల హైవే నిర్మించడం ద్వారా రెండు నగరాల మధ్య దూరం కేవలం 2 రెండు గంటలకు తగ్గుతుందని భావిస్తున్నారు. సాధారణంగా ఈ రెండు నగరాల మధ్య ప్రయాణానికి దాదాపు 5 నుండి 6 గంటల సమయం పడుతుంది. ఈ నేపథ్యంలో 235 కిలోమీటర్ల పొడవైన ఈ కొత్త మార్గం అందుబాటులోకి వస్తే, ఇది ఈ ప్రాంత కనెక్టివిటీకి ఒక గేమ్ ఛేంజర్ గా మారనుంది.ప్రస్తుతం విజయవాడ ? హైదరాబాద్ మధ్య ఔఊ 65 ఉంది. ఇది నాలుగు లేన్ల రహదారి. దీన్ని 6 లేన్లకు విస్తరించాలనే ప్రతిపాదన ఎప్పటి నుంచో ఉంది. ఇప్పుడు దీనికి మోక్షం కలుగుతోంది. ఈ జాతీయ రహదారిని 6 లేన్లకు విస్తరించడంతో పాటు అత్యాధునిక సౌకర్యాలతో దీన్ని ప్రమాదరహితంగా తీర్చిదిద్దనున్నారు. 2 గంటల్లో ప్రయాణం సాధ్యమయ్యేలా యాక్సెస్ కంట్రోల్ ఎక్స్ ప్రెస్ హైవేని నిర్మిస్తారు. అంటే ఇరువైపులా కంచె వేసి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూస్తారు. తద్వారా గరిష్ట వేగం సాధ్యమవుతుంది. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్ నుంచి చౌటుప్పల్, నార్కట్ పల్లి, నకిరేకల్, సూర్యాపేట, కోదాడ, మునగాల, చిల్లకల్లు, నందిగామ, కంచికచర్ల, ఇబ్రహీంపట్నం, గొల్లపూడి, విజయవాడ వరకూ ఈ రహదారి ఉ ంటుంది.సాధారణంగా రోడ్డు ప్రాజెక్టుల్లో ఎదురయ్యే జాప్యాలకు భిన్నంగా, ఈ మెగా ప్రాజెక్టు పనులు శరవేగంగా కదులుతున్నాయి. ఈ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన టెండర్లను వచ్చే ఏడాది మార్చి నాటికి ఖరారు చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. పనులు వేగంగా పూర్తి చేసి, రోడ్డును త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ 6-లేన్ల హైవేను అత్యాధునిక ప్రమాణాలతో డిజైన్ చేస్తున్నారు. వాహనాలు సురక్షితంగా, సమర్థవంతంగా, గరిష్ట వేగంతో ప్రయాణిం చడానికి వీలుగా రోడ్డు నిర్మాణం జరగనుంది. తద్వారా వేగాన్ని పెంచినా, భద్రత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా చూసుకోవడం ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశాలలో ఒకటి.ఈ ప్రాజెక్టు పూర్తయితే, కేవలం ప్రయాణ సౌలభ్యాన్ని మాత్రమే కాక, ఈ రెండు ప్రాంతాలు కూడా అభివృద్ధిలో గణనీయంగా మెరుగుపడతాయని అంచనా వేస్తున్నారు. దూరం, సమయం తగ్గడం వల్ల రియల్ ఎస్టేట్ రంగం బాగా అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. అంతేకాక ఈ రెండు నగరాలతో పాటు మార్గం వెంబడి పెట్టుబడులు కూడా పెద్దఎత్తున తరలి వస్తాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. మొత్తం మీద, ఈ కొత్త 6-లేన్ల రహదారి రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వాణిజ్యం, ఆర్థిక వృద్ధి, ప్రజల ప్రయాణానికి మరింత సౌలభ్యం చేకూర్చనుంది. కీలకమైన మౌలిక సదుపాయాల మార్పుకు నాంది పలకనుంది.

# వెట్రిమారన్ తెలుగు సామ్రాజ్యం

## ఎన్టీఆర్ వాయిస్‌తో ప్రోమో విడుదల



తమిళ దర్శకులలో వెట్రిమారన్ ది ఓ ప్రత్యేక శైలి. బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలిచి, వారి సమస్యలను తెరకెక్కించడంలో వెట్రిమారన్ దిట్ట. అంతేకాదు... వేరే దర్శకులతోనూ ఇలాంటి కథలనే సినిమాలుగా నిర్మించిన వ్యక్తి వెట్రిమారన్. తెలుగులోని స్టార్ దర్శకులతో సినిమాలు చేయాలని ఆయన కొంతకాలంగా అనుకుంటున్నారు. కానీ ఏ ప్రాజెక్ట్ కూడా సెట్ కావడం లేదు. ఎన్టీఆర్ తోనూ వెట్రిమారన్ సినిమా చేస్తే బాగుంటుందని భావిస్తున్న అభిమానులు చాలా మందే ఉన్నారు. ఆ మధ్య సూర్య హీరోగా వెట్రిమారన్ ఓ సినిమా చేస్తాడని వార్తలు వచ్చాయి. కానీ ఆ మూవీ అనివార్య కారణాలతో ఆగిపోవడం తో ఇప్పుడు శింబుతో 'అరసన్' మూవీని చేస్తున్నాడు వెట్రిమారన్. ఈ సినిమా తెలుగు వర్షన్ కు ఎన్టీఆర్ సైతం తన గొంతుతో చేయూతనివ్వబో తున్నాడు. శిలంబరసన్, వెట్రిమారన్ కాంబోలో తెరకెక్కుతున్న 'అరసన్'ను తెలుగులో 'సామ్రాజ్యం' పేరుతో డబ్ చేస్తున్నారు. దీని ప్రోమో శుక్రవారం ఉదయం ఎన్టీఆర్ వాయిస్ ఓవర్‌తో రాబోతోంది. ఈ మధ్య ఎన్టీఆర్ 'కింగ్ డమ్' మూవీకి వా యిస్ ఓవర్ అందించాడు. ఆ సినిమాను హిందీలో 'సామ్రాజ్య' పేరుతో డబ్ చేశారు.

ఇప్పుడు 'అరసన్' మూవీని తెలుగులో 'సామ్రాజ్యం'గా డబ్ చేయడం, దాని ప్రోమోకు ఎన్టీఆర్ వాయిస్ ఓవర్ ఇవ్వడం విశేషం. మొత్తానికి 'సామ్రాజ్యం' అనే టైటిల్ కు ఎన్టీఆర్ కు ఏదో అవినాభావ సంబంధం ఉన్నట్టుగా అనిపిస్తోంది. ఈ సినిమాను సీనియర్ నిర్మాత థాను ప్రొడ్యూస్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఎన్టీఆర్ కు, హీరో శింబుకు మధ్య కూడా మంచి అనుబంధం ఉంది. బేసికల్ గా మంచి సింగర్ అయిన శింబు తెలుగు సినిమాల్లో కొన్ని పాటలు పాడాడు. అందులో ఎన్టీఆర్ 'బాద్ షా' మూవీ కూడా ఒకటి. ఇటు దర్శకుడు, అటు కథానాయకుడు ఇద్దరితో ఉన్న అనుబంధం కారణంగా 'సామ్రాజ్యం' ప్రోమోకు ఎన్టీఆర్ వాయిస్ ఓవర్ ఇచ్చాడని అంటున్నారు.

# 'వేదం 2'పై డైరెక్టర్ క్రిష్ కీలక వ్యాఖ్యలు..!



2010లో డైరెక్టర్ క్రిష్ తెరకెక్కించిన క్లాసిక్ ఫిల్మ్ 'వేదం' ప్రేక్షకుల మనసుల్లో ఎంతగా నిలిచిపోయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అల్లు అర్జున్, మంచు మనోజ్, అనుష్క లు ముఖ్య పాత్రల్లో నటించిన ఈ చిత్రానికి అప్పట్లో మిక్స్‌డ్ రెస్పాన్స్ వచ్చినా, కాలక్రమంలో అది ఒక కల్ట్ క్లాసిక్‌గా మారింది. ఈ సినిమాలోని పాత్రలు హీరోల కెరీర్‌లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాయి. అయితే ఈ సినిమాకు సీక్వెల్ రాదని అందరూ భావించారు. ఎందుకంటే సినిమా క్లైమాక్స్‌లో బన్ని (కబీర్) మరియు మనోజ్ (విజయ్) పాత్రలు మరణిస్తాయి. కానీ తాజాగా, డైరెక్టర్ క్రిష్ ఇచ్చిన ఇంటర్వ్యూలో వేదం 2 గురించి ఆసక్తికర విషయాలు బయటపడ్డా యి. అనుష్క ప్రధాన పాత్రలో రూపొందుతున్న ఘాటి సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఓ మీడియా ఇంటర్వ్యూలో క్రిష్ మాట్లాడుతూ.. "వేదం క్లైమాక్స్‌లో అనుష్క ట్రైన్ ఎక్కుతుంది. బయట వర్షం పడుతుంది. జీవితం మీద ఆశ ఉంది అన్నట్టు ముగింపు ఉంటుంది. అయితే అప్పుడే సరోజ పాత్రకి సీక్వెల్ ప్లాన్ చేయాలని అనుకున్నాను. తిలక్ గారు రాసిన 'ఊరి చివర ఇల్లు' అనే నవలలో 'రమ' అనే వేశ్య పాత్ర నన్ను చాలా ఆకట్టుకుంది. దాన్ని ప్రేరణగా తీసుకుని, సరోజ పాత్ర ఆధారంగా ఓ గొప్ప లవ్ స్టోరీ రాసాను. అనుష్కకు కథ చెప్పగానే ఆమె చాలా ఇష్టపడింది. అప్పటి నుంచి ఎప్పుడూ అడుగుతుంటుంది – 'సరోజ సినిమా ఎప్పుడు?' అని. కానీ దానికి సరైన సమయం కావాలి." క్రిష్ వ్యాఖ్యల ద్వారా స్పష్టంగా అర్థమవుతోంది – ఈసారి 'వేదం 2' ఒక డైరెక్ట్ సీక్వెల్ కాకపోయినా, అనుష్క పోషించిన "సరోజ" పాత్ర ఆధారంగా కొత్త కథగా తెరకెక్కనుంది. అదే 'సరోజ' అనే టైటిల్‌తో వచ్చే అవకాశం ఎక్కువ. ఈ సినిమాలో అనుష్క మళ్లీ వేశ్య పాత్రలో నటిస్తుండగా, కథ మొత్తం ఒక ఇంటెన్స్ లవ్ స్టోరీగా మలచబడనుందన్న విషయం కూడా ఆయన చెప్పిన మాటల ద్వారా తెలుస్తోంది. ఇప్పుడు అసలైన ప్రశ్న.. ఈ సరోజ కథ ఎప్పుడు తెరపైకి వస్తుంది? అనేది.

# రష్మిక మరో బిగ్ స్టెప్..

స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న కెరీర్ లో ఇప్పుడు ఓ రేంజ్ లో దూసుకుపోతుందని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. వరుస సినిమాల్లో నటిస్తున్న అమ్మడు.. అదే సమయంలో హిట్స్ కూడా అలాగే అందుకుంటోంది. బ్లాక్ బస్టర్ సినిమాలతో అందరినీ మెప్పిస్తున్న రష్మిక.. మరిన్ని సినిమాల్లో ఛాన్స్ లు సొంతం చేసుకుని సత్తా చాటుతోంది. మొత్తానికి మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా బిజీగా ఉన్న ఆమె.. షూటింగ్స్ తో తీరిక లేకుండా గడుపుతుందనే చెప్పాలి. ఇప్పుడు సౌత్ టు నార్త్.. అనేక ఆఫర్స్ ఆమె చేతిలోనే ఉన్నాయి. అలా తక్కువ టైమ్ లో ఎక్కువ డబ్బులు సంపాదిస్తున్నట్లే ఉంది. అదే సమయంలో ఇప్పుడు రష్మిక మందన్న వ్యాపార రంగంలోకి అడుగుపెట్టింది. ఆ విషయాన్ని ఆమెనే చెబుతూ పోస్ట్ చేసిన వీడియోస్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. తొలుత ఓ వీడియో షేర్ చేస్తూ.. "నేను చివరకు దీన్ని రికార్డ్ చేస్తున్నానని నేను నమ్మలేకపోతున్నాను. మీకు ఇప్పటికే తెలిసినట్లుగా, నేను నా హృదయానికి చాలా దగ్గరగా ఉన్న దానిపై పని చేస్తున్నాను" అంటూ చెప్పుకొచ్చింది. "మీరు దానిని అనుభవిస్తారని నేను ఆశిస్తున్నాను, మీరు దానినిఇష్టపడతారని నేను ఆశిస్తున్నాను. దానినిమీతో పంచుకోవ డానికి వేచి ఉండలేను. చాలా చాలా చాలా ఉత్సాహంగా ఉన్నాను. ఆందోళనగా ఉన్నాను. కృతజ్ఞతతో ఉన్నాను" అని చెప్పిన రష్మిక.. ఆ తర్వాత తన తల్లితో జరిగిన సంభాషణ వీడియోను పోస్ట్ చేసింది.



అందులో రష్మిక "నేను ఇప్పుడు చాలాముఖ్యమైన షూట్‌కువెళ్తున్నాను. మీరు చెప్పిన వ్యాపారాన్ని నేను ప్రారంభిస్తాను" అని తల్లితో చెప్పగా.. ఆమె బెస్ట్ విషెస్ చెబుతారు. అయితే రష్మిక ఏ బిజినెస్ స్టార్ట్ చేయనుందో వెల్లడించలేదు. ప్రస్తుతం ఆమెకు సోషల్ మీడియాలో బెస్ట్ విషెస్ వెల్లువెత్తుతున్నాయి.

# దేశంలోనే పెద్ద రైల్వేస్టేషన్..



అమరావ: చంద్రబాబు సీఎంగా ఉంటే అంతే.. భారీ ప్రాజెక్టులు.. కొత్త కొత్త రంగాలు.. పరిశ్రమల, పెట్టుబడులు.. దీనికైతే కొదవ ఉండదు. విజనరీ అని అందుకే అంటారు. ముందుగానే ఆలోచించుకొని చంద్రబాబు చేస్తోన్న ఈ పనులు ఏపీ రూపురేఖలే మార్చబోతున్నాయి. ఇప్పటికే విశాఖలో గూగుల్ డేటా సెంటర్ తో ఏఐ హబ్ ను ఏర్పాటు చేయబోతున్న చంద్రబాబు ఇప్పుడు దేశంలోనే అతిపెద్ద రైల్వే స్టేషన్ ను కేంద్రం సాయంతో ఏపీలో నెలకొల్పబో తుండడంతో మన అందరికీ గర్వకారణంగా మారింది.. భారత రైల్వే చరిత్రలో ఒక నూతన అధ్యాయం రూపుదిద్దుకుంటోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి సమీపంలో దేశంలోనే అతిపెద్ద రైల్వే స్టేషన్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్ర అభివృద్ధి దిశలో ఇది ఒక కీలకమైన మైలురాయిగా భావిస్తున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక రైల్వే స్టేషన్ డిజైన్ అమెరికాలోని న్యూయార్క్ గ్రాండ్ సెంట్రల్ టెర్మినల్, లండన్ సెయింట్ పాంక్రాస్ వంటి ప్రపంచ ప్రసిద్ధ కేంద్రాల నమూనాలో రూపొందించబడుతోంది. ఎయిర్‌పోర్ట్ తరహాలో అత్యాధునిక టెర్మినల్స్, సౌకర్యాలతో స్థాపించనున్న ఈ స్టేషన్ సుమారు 1,500 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించబడనుంది. మొత్తం 24 ప్లాట్‌ఫామ్స్, 4 టెర్మినల్స్ ఉండగా, రోజుకు దాదాపు 3 లక్షల ప్రయాణికులు ఈ స్టేషన్ ద్వారా రాకపోకలు సాగించే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టు కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 2,245 కోట్లు కేటాయించింది. రైల్వే మౌలిక సదుపాయాల విస్తరణలో భాగంగా 57 కిలోమీటర్ల బ్రాడ్ గేజ్ లైన్, అలాగే 3.2 కిలోమీటర్ల మేర కృష్ణా నదిపై కొత్త బ్రిడ్జ్ నిర్మాణం ప్రణాళికలో ఉంది.

చెన్నై, కోల్కతా, హైదరాబాద్, బెంగళూరు వంటి ప్రధాన మెట్రో నగరాలతో నేరుగా రైల్వే లింకులు ఏర్పాటు చేయడం ద్వారా అమరావతి దేశవ్యాప్తంగా కీలక ట్రాన్సిట్ హబ్‌గా ఎదగనుంది. రాజధాని ప్రాంతంలో ఏర్పడనున్న ఈ ప్రాజెక్టు 2-3 సంవత్సరాల్లో పూర్తి కానుంది. రానున్న కాలంలో ఈ కొత్త రైల్వే స్టేషన్ ప్రాంతీయ రవాణా, వ్యాపార వృద్ధి, ఉపాధి అవకాశాలకు గణనీయమైన ఉత్సాహాన్ని అందిస్తుందని అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి. ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాల ఏర్పాటు ద్వారా అమరావతి నగరం దేశంలోని ఆధునిక రైల్వే నెట్‌వర్క్‌లో ఒక కీలక కేంద్రంగా రూపుదిద్దుకోనుందనే విశ్లేషణ నిపుణులది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రాజెక్టు, సీఎం చంద్రబాబు నాయుడు ప్రతిపాదించిన "విశ్వ స్థాయి నగరం అమరావతి" స్వప్నానికి కొత్త ఊపు తీసుకురానుంది. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఇది ఒక చారిత్రాత్మక మౌలిక సదుపాయాల బహుమతిగా నిలిచిపోనుంది.

# ఏపీకి గేమ్ ఛేంజర్.. ఏఐ హబ్

విశాఖపట్టణం, : నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం మరోసారి జాతీయ స్థాయిలో చర్చనీయాంశమైంది. ఢిల్లీలో జరిగిన "భారత్ ఏఐ శక్తి" కార్యక్రమంలో ఆయనకు లభించిన గౌరవం, ప్రశంసలు.. గూగుల్-రైడెన్ ఒప్పందం ద్వారా విశాఖపట్నంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్ స్థాపన.. ఇవన్నీ కలిపి ఆంధ్రప్రదేశ్‌కు చారిత్రాత్మక మలుపును సూచిస్తున్నాయి. ఐటీ రంగంలో చంద్రబాబు నాయుడుకున్న దూరదృష్టి మరోసారి నిరూపితమైంది. గతంలో హైదరాబాద్‌ను ఐటీ రాజధానిగా తీర్చిదిద్దిన ఆయన, ఇప్పుడు విశాఖపట్నాన్ని ఏఐ రాజధానిగా మలచే దిశగా బలమైన అడుగులు వేశారు. మైక్రోసాఫ్ట్‌ను హైదరాబాద్‌కు తీసుకురావడంలో చూపిన అసాధారణమైన దార్శనికత, ఇప్పుడు గూగుల్ ఏఐ డేటా సెంటర్‌ను విశాఖకు తీసుకురావడంలో స్పష్టంగా ప్రతిఫలించింది. ఏఐ హబ్: ఈ ఒప్పందం ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో ఏఐ, డేటా సెంటర్లఅభివృద్ధికి బలమైనపునాది పడుతోంది. "భారత్ ఏఐ శక్తి" కార్యక్రమంలో కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, అశ్విని వైష్ణవ్‌లు చంద్రబాబు నాయకత్వాన్ని ప్రశంసించడం, ఆయనకు జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపును ఇచ్చింది. ఢిల్లీ వేదిక చంద్రబాబుకు ఒక కీర్తి పీఠంగా మారింది. తెలుగు నేతకు జాతీయ స్థాయిలో లభించిన ఈ అరుదైన గౌరవం, ఆయన అనుభవానికి, విజన్‌కు నిదర్శనం. దేశ భవిష్యత్తు కోసం సాంకేతిక రంగంలో ఆయనకున్న విజన్ మరియు నిబద్ధతను కేంద్ర మంత్రులు కొనియాడారు. నారా లోకేష్ వ్యాఖ్యల ప్రకారం, విశాఖలో స్థాపించబోయే ఈ ఏఐ హబ్ ద్వారా రాష్ట్రానికి బృహత్తర ప్రయోజనాలు చేకూరనున్నాయి. వేల సంఖ్యలో కొత్త ఉపాధి అవకాశాలు సృష్టించబడతాయి, ముఖ్యంగా యువతకు. ప్రపంచ స్థాయి ఆవిష్కరణలకు.. సాంకేతిక అభివృద్ధికి రాష్ట్రం కేంద్రంగా మారుతుంది. రాష్ట్రంలోని యువతకు ప్రపంచ స్థాయిప్రమాణాలతో కూడినఅవకాశాలు లభించనున్నాయి. ఇది రాష్ట్ర భవిష్యత్తుకుబలమైన బాట. ఈ ఒప్పందం చంద్రబాబునాయకత్వాన్ని తిరిగి జాతీయచర్చకు తీసుకురావడమే కాకుండా, రాష్ట్రానికి పెట్టుబడులు.. అభివృద్ధిని ఆకర్షించడంలోకీలకపాత్ర పోషిస్తుంది. రాజకీయంగా ఆయనకు మళ్లీ జాతీయ స్థాయిలో ప్రాధాన్యతను కలిగించే ఘట్టంగా ఇది నిలుస్తోంది. చంద్రబా బు నాయుడు భవిష్యత్తును ఆలోచించే నేతగా మరోసారి నిరూపించుకున్నారు. విశాఖలో ఏఐ హబ్ స్థాపన మరియు ఢిల్లీ వేదికపై ఆయనకు లభించిన 'కింగ్ సైజ్' ఎలివేషన్? ఇవన్నీ కలిపి ఆంధ్రప్రదేశ్‌ను దేశ సాంకేతిక పటంలో గేమ్ ఛేంజర్‌గా మార్చే దిశగా సాగుతున్నాయి. ఇది తెలుగు ప్రజలకు మరియు ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు గర్వించదగిన ఘట్టం.

# సేవా కార్యక్రమాలను మరింత విస్తరిస్తాం

## – ట్రస్ట్ అధ్యక్షుడు మారం తిరుపతి యాదవ్

పెద్దపల్లి :యాదవ్ చారిటబుల్ ట్రస్ట్ మరోసారి తమ దాతృత్వాన్ని చాటుకుంది. పెద్దపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ఎలాంటి వేతనం లేకుండా స్వచ్ఛందం గా సేవలందిస్తున్న నలుగురు వాలంటీర్లకు గౌరవ వేతనం అందించే కార్యక్రమం గురువా రం నిర్వహించారు. వారి అంకితభావాన్ని గుర్తించిన ట్రస్ట్ ఒక్కొక్కరికి రూ. 4,500 చొప్పున మొత్తం రూ. 18వేల ఆర్థిక సహాయం అందించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్ హాజరయ్యారు. వాలంటీర్ల సేవలను వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సంద ర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు మారం తిరుపతి యాదవ్ మాట్లాడు తూ ప్రజా సేవలో వాలంటీర్లు చూపుతున్న అంకితభావం నిజంగా ప్రశంసనీయమని కొనియాడారు. సమాజానికి నిస్వార్థంగా సేవ చేస్తున్న వారికి తోడుగా నిలబడడం మనందరి బాధ్యత అన్నారు. వారి సేవలకు ప్రోత్సాహంగానే ఈ చిన్న సహాయాన్ని అందిం చామని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా సేవా కార్య క్రమాలను మరింత విస్తృతం గా, ముఖ్యంగా ఆరోగ్య, విద్యా రంగాల్లో కొనసాగించే సంక ల్పాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సహకరించి న గంట




రాములు యాదవ్, మేకల మల్లేశం యాదవ్ తో పాటు సందనవేని రాజేందర్ యాదవ్, గొడుగు రాజకుమార్ యాదవ్ లకు ట్రస్ట్ తరపున ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి గొడుగు రాజ్ కుమార్ యాదవ్, ట్రస్టీలు బత్తిని లక్ష్మణ్ యాదవ్, మేకల కొమురయ్య యాదవ్, మల్లె త్తుల నాగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సాదా బైనామా ప్రక్రియ వేగవంతం

హైదరాబాద్,: తెలంగాణలో తెల్లకాగితాలపై జరిగిన భూముల క్రమబద్ధీకరణ ప్రక్రియ మళ్లీ ఊపందుకుంది. 2014కు ముందు జరిగిన ఒప్పందాలకు అధికారిక గుర్తింపు లభించనుంది. అయితే పూర్తి ఆధారాలు లేకపోవడం, విక్రేతల అభ్యంతరాలు, ధరల డిమాండ్ వంటి సవాళ్లను రెవెన్యూ అధికారులు ఎదుర్కొంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో తెల్లకాగితాలపై ( సాదాబైనామా ) జరిగిన భూ కొనుగోళ్లను క్రమబద్ధీకరించే ప్రక్రియ మళ్లీ ఊపందుకుంది. దశాబ్దాలుగా పెద్దల సమక్షంలో కొనుగోలు చేసిన భూములకు అధికారిక గుర్తింపు లభిస్తుండటంతో లక్షలాది మంది రైతులు, వారి కుటుంబాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. అయితే సుదీర్ఘ కాలం క్రితం జరిగిన ఈ లావాదేవీలకు సంబంధించి పూర్తిస్థాయి ఆధారాలు చూపడంలో రైతులు ఎదుర్కొంటున్న సవాళ్లు ఇప్పుడు రెవెన్యూ అధికారుల క్షేత్రస్థాయి విచారణను అత్యంత కీలకంగా మార్చాయి. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 10 లక్షల ఎకరాలకు సాదాబైనామా ఒప్పందాలు జరిగినట్లు అంచనా. ప్రభుత్వం 2020 అక్టోబరు నుంచి నవంబరు వరకు దరఖాస్తులను స్వీకరించగా.. 8.90 లక్షల అర్జీలు వచ్చాయి. అదే ఏడాది ఆర్వోఆర్-1971 చట్టం రద్దు కావడంతో న్యాయ వివాదం కారణంగా దరఖాస్తుల పరిశీలన నిలిచిపోయింది. ఈ ఏడాది ఆగస్టులో హైకోర్టు దరఖాస్తుల పరిశీలనకు, క్రమబద్ధీకరణకు అనుమతి ఇవ్వడంతో ఈ ప్రక్రియకు మోక్షం లభించింది. ప్రస్తుతం ఆర్వోఆర్ 2025 చట్టం ప్రకారం క్రమబద్ధీకరణ ప్రక్రియ జరుగుతోంది.



Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. RNI. NO: TELTEL/2023/88215